
భూముల రీసర్వే.. షురూ

- డిఫరెన్షియల్ గ్లోబల్ ప్రాసెసింగ్ సిస్టం (డీజీపీఎస్) ద్వారా ప్రారంభమైన రీసర్వే
- ప్రయోగాత్మకంగా తుర్కగూడ, ఎర్రకుంటలో..
- చింతపల్లిగూడలో తాత్కాలికంగా నిలిపివేత
- సర్వేతో రెవెన్యూ పరంగా రికార్డుల ప్రక్షాళన
- ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్ రికార్డుల అప్‌డేట్
- జేసీ సుందర్‌అబ్నార్, ఆర్డీవో మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వేయర్లకు మార్గనిర్దేశం



వార్త 7లో...

రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా డీజీపీఎస్ ద్వారా చేపట్టిన భూముల రీసర్వే శనివారం ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ, ఎర్రకుంటలో ప్రారంభమైంది. ముందుగా చింత పల్లిగూడలో సర్వే నిర్వహించడానికి అధికారులు సిద్ధమైనప్పటికీ అక్కడ 70 శాతం భూములు వ్యవసాయేతర భూమి (వెంచర్లు) కావడం, పట్టాదారులు అందుబాటులో లేకపోవడంతో సర్వేను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా తుర్కగూడ, ఎంర్రకుంటలో సర్వేను ప్రారంభించారు. జేసీ సుందర్‌అబ్నార్, ఆర్డీవో మధుకర్‌రెడ్డి సర్వేయర్లతో సమావేశమై డీజీపీఎస్‌తో సర్వే ఏవిధంగా చేయాలనే విషయంపై వారు మార్గనిర్దేశం చేశారు. నాలుగు రోజులపాటు సర్వే పూర్తి చేసి ఆయా సర్వే నంబర్లలో రైతు వారీగా కమతాల హద్దులను నిర్ణయించి మ్యాపులు సిద్ధం చేయాలని అధికారులను జేసీ ఆదేశించారు.

వివక్ష వీడకపోతే.. తిరుగుబాటు తప్పదు

- సమైక్య రాష్ట్రం తరహాలోనే కేసీఆర్ పాలన
- దక్షిణ తెలంగాణ పట్ల ప్రభుత్వం అదే వివక్ష
- ఉత్తర తెలంగాణకు యూనివర్సిటీలు, వైద్య కళాశాలలు
- దక్షిణ తెలంగాణకు విషకాలుష్య పరిశ్రమలు
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి 20



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

దళితులకు 'దగా'

- రుణాల పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం
- ఎస్సీ కార్పొరేషన్‌లో మూలుగుతున్న నిధులు
- గత ఏడాది లక్ష్యం రూ.39.81 కోట్లు
- మంజూరైంది రూ.7.5 కోట్లు, ఇచ్చిన రుణం రూ.34లక్షలు మాత్రమే..
- నామ మాత్రంగా రుణాలు
- ఈ ఏడాది పరిస్థితి అంతంత మాత్రమే

7 లో



స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

కుంతియాకు ఘనస్వాగతం

- ఎయిర్‌పోర్టులో టీపీసీసీ ఇన్‌చార్జి రాంచంద్రకుంతియాకు ఘనస్వాగతం
- తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- స్వాగతం పలికిన టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్,ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ

20

నేడు 'లెఫ్ట్ హ్యాండర్స్ డే'

11 లో

నిత్య జీవితంలో ఎడమ చేతి వాటం గల వారిని అరుదగా చూస్తుంటాం. కుడిచేతివాటం కలిగిన వారితో పోల్చితే కాస్త తక్కువ సంఖ్యలో కనిపించే వీరికి సమాజంలో ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రముఖ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, బాలీవుడ్ దిగ్గజం అమితాబ్‌బచ్చన్, తెలుగు హీరో వెంకటేష్ వంటి ప్రముఖులు ఎడమ చేతివాటం గల వారే.ప్రతి ఏటా ఆగస్టు 13న 'లెఫ్ట్ హ్యాండర్స్ డే'గా జరుపుకుంటారు. ఎడమచేతి వాటం కలిగిన వారి ప్రాముఖ్యత, జీవనశైలి, నిత్య జీవితంలో వారు ఎదరుర్కొనే ఇబ్బందులపై ప్రత్యేక కథనం మీకోసం..

వ్యర్థంతో వినూత్నం

- కాలిన బల్బును వెలిగించగలడు..
- 5 మి. గ్రా మెర్క్యూరితో మరో రెండేళ్ల పాటు వెలుగులు
- పలు దేశాల్లో ప్రదర్శనలు
- అందరి మెప్పును ఎన్ఐఆర్‌డీ సైంటిస్ట్ నరసింహచారి

7



నరసింహచారిని సన్మానిస్తున్న ఏపీ సీఎం (ఫైల్)



కేంద్ర మంత్రి సీసీ జోషికి పరికరం గురించి వివరిస్తున్న నరసింహచారి (ఫైల్)



కాలిన బల్బును వెలిగిస్తున్న సైంటిస్ట్ నరసింహచారి

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

రేషన్ షాపుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు

'ఈ-పాస్'

- ఇప్పటివరకు డీలర్లపై 150 కేసులు నమోదు
- మొదటి విడతగా 670 ఈ-పాస్ మిషన్ల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ
- పెట్రోల్ బంకులపై 15 కేసులు నమోదు
- చిన్న తప్పిదం జరిగినా ఉపేక్షించేది లేదు
- ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాల్సిందే..
- పేదలకు సరఫరా కావాల్సిన బియ్యం ఎవరైనా అక్రమంగా నల్లబజారుకు తరలిస్తే చర్యలు
- రంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి గౌరీ శంకర్



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : జిల్లాలో రేషన్ షాపుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఈ-పాస్ విధాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మొదటి విడతలో ఉమ్మడి జిల్లాలోని జీహెచ్ఎంసీ పరిధిలో ఈ విధానాన్ని అమలు చేయటం జరిగింది. మొదటి విడతగా 670 ఈ-పాస్ మిషన్ల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేశాం. రెండో విడతలో 690 ఈ-పాస్ యంత్రాలను అందుబాటులోకి తీసుకు రావటం జరిగింది. ప్రస్తుతం ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ-పాస్ విధానం ద్వారా ఓరాల్‌గా అర్బన్, రూరల్ కలుపుకుని 18 శాతం బియ్యం సేవ్ అవుతున్నాయి. అన్ని జిల్లాల కంటే రంగారెడ్డి జిల్లాలో బయోమెట్రిక్ విధానం సత్ఫలితాలిస్తుంది. మొదట్లో కొంత ఇబ్బంది నెలకొన్నప్పటికీ.. ప్రస్తుతం బాగానే ఉంది. ఈ పాస్ యంత్రాల వినియోగంపై డీలర్లకు అవగాహన కల్పించడం జరిగింది. సమయానికి బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో మొత్తం 5,34,110 కార్డులు ఉన్నాయి. అలాగే ఆహార భద్రత కార్డులు 4,97,976, అంత్యోదయ కార్డులు 36,088, అన్నపూర్ణ కార్డులు 46 ఉన్నాయి. పేదలకు సరఫరా కావాల్సిన బియ్యం ఎవరైనా అక్రమంగా నల్లబజారుకు తరలిస్తే.. చర్యలు తప్పవు. ఇప్పటి వరకు 150 కేసులు నమోదు చేయటం జరిగింది. అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్లను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించటం జరిగింది. అలాగే ప్రతి నెలా పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేస్తున్నారు. పెట్రోల్ తనిఖీలో 15 కేసులు నమోదు చేయటం జరిగింది. ఏ చిన్నతప్పు జరిగినా ఉపేక్షించేది లేదు. ప్రతి డీలరు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాల్సిందే. ప్రెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కొరవడితే.. చర్యలు తప్పవు. చిన్న తప్పిదం జరిగినా.. రూ.10-20 వేల వరకు జరిమాన విధించాల్సి ఉంటుంది. వినియోదారులు నేరుగా మాకు ఫిర్యాదు చేయవచ్చు. మధ్యాహ్న భోజన బియ్యంకు సంబంధించి ఈనెల మొదటి వారంలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ... పిల్లలకు మధ్యాహ్నం అందేలా చర్యలు తీసుకున్నాం.

అనాథలకు అన్నీ తానై..



రాధిక

ఆరేళ్లుగా అనాథ వృద్ధులకు, పిల్లలకు సేవచేస్తున్న వైనం

మహిళ

ఘట్‌కేసర్ రూరల్: 'మానవ సేవే మాధవ సేవ' అన్నారు పెద్దలు. తోటివారికి సేవ చేయడంలో ఎంతో ఆనందం, సంతోషం ఉందంటారు సేవాతత్పరులు. మంచితనానికి, సేవా గుణానికి, త్యాగానికి మహిళలే ముందుంటారనడంలో అతిశయోక్తి లేదు. ఎవరూ లేని వారిని అక్కున చేర్చి వారికి అన్నీ తానై నడిపిస్తుంది లహరి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సోమెజిగారి రాధిక. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండల పరిధి కొర్రెముల పంచాయతీలోని బాలాజీనగర్‌లో లహరి వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి దిక్కులేని వృద్ధులతో పాటు అనాథ పిల్లలను తీసుకొచ్చి వారిని పోషిస్తోంది. కష్టంతో కాకుండా ఇష్టంతో ఇతరులకు సేవ చేసినప్పుడే పుణ్యం దక్కుతుందని రాధిక అంటున్నారు. తన కూతురు లహరి పేరుమీద 2011లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి వృద్ధులకు, అనాథ పిల్లలకు సేవ చేస్తోంది. తనతో పాటు ఉన్న తన కూతురు లహరి 9వ తరగతి చదువుతోంది. లహరికి సైతం వృద్ధులకు, అనాథ పిల్లలకు సేవచేయడం అంటే ఎంతో ఇష్టం. లహరి వృద్ధాశ్రమంలో 40 మంది వృద్ధులు, అనాథ పిల్లలు ఉంటారు. ఇందులో 25 మంది వృద్ధులు ఉండగా, 15 మంది అనాథ పిల్లలు ఉన్నారు. వృద్ధులలో 60 సంవత్సరాలు, అనాథ పిల్లల్లో 10 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల వారు ఉన్నారు. ఉదయం లేచిన దగ్గరి నుంచి రాత్రి పడుకునేంత వరకు వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తుంటుంది. వృద్ధులలో కొంతమంది తమ పని తాము చేసుకోలేని దివ్యాంగులు సైతం ఉన్నారు. మరికొంత మంది ఇంటి పని, వంట పని చేస్తూ రాధికకు సహాయపడతారు. రోడ్డుపై తిరిగే అనాథ పిల్లలను తీసుకొచ్చి తమ లహరి వృద్ధాశ్రమంలో పెంచుతున్నట్లు రాధిక తెలిపారు. దాతలు ఇచ్చే సహాయం వృద్ధాశ్రమం నిర్వహణకు దోహదపడుతుందని తెలిపారు. వృద్ధులకు అన్ని రకాల సేవలు చేస్తుంటారు. బట్టలు ఉతకడం, మగ వారికి క్షౌరం చేయడం, అన్నం తినలేని వారికి అన్నం తినిపించడం వంటి సేవలు చేస్తుంటారు. అంతే కాకుండా మంచిగా ఉన్న వారితో మధ్యాహ్న సమయంలో బుట్టలు అల్లడం, కొవ్వొత్తులు చేయడం, చెవి రింగులు చేయించడం, చాక్లెట్లు తయారీ వంటివి నేర్పించి వాటిని మార్కెట్‌లో అమ్మితే వచ్చిన డబ్బులతో వృద్ధాశ్రమం నిర్వహణ చేస్తుంటారు. వృద్ధాశ్రమంలో రెండు పాడి ఆవులు ఉన్నాయి. వాటి నుంచి వచ్చే పాలు, పెరుగు ఆశ్రమానికి సరిపోతాయి. రాధిక అన్న, వదిన, కూతురు ఇలా కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో ఉన్న వారికి సేవ చేస్తుంటారు. సొంత వారి కంటే ఎక్కువగా చూసుకుంటున్నారని వృద్ధులు అంటున్నారు. బ్రతికనంత కాలం వృద్ధులను, అనాథలను చేరదీసి సేవ చేయాలనేదే తమ ధ్యేయమని రాధిక తెలిపారు. ఆశ్రమం బోడుప్పల్‌లో ఉన్నప్పుడు దాతలు సహాయం చేసేవారని తెలిపారు. పలు జిల్లాల నుంచి ఆశ్రమంలో ఉంటున్నారని, అనాథ పిల్లలు ఎక్కడ కనిపించినా తన ఆశ్రమానికి తీసుకొచ్చి వారి బాగోగులు చూసుకుంటానని తెలిపారు. వారికి ఏ ఆపద రాకుండా 24 గంటలు కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. సమయం ప్రకారం భోజనం, పండ్లు, పాలు ఇచ్చి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడమే కాదు, వారికి ఏ లోటు రాకుండా చూసుకుంటుంది.



ఆశ్రమంలో భోజనం చేస్తున్న అనాథలు



లహరి వృద్ధాశ్రమం



వృద్ధునికి గడ్డం చేస్తున్న రాధిక కూతురు లహరి

వృద్ధాశ్రమమే దిక్కు

నా కొడుకు, కోడలు ప్రమాదంలో చనిపోయారు. అప్పటి నుంచి నా మనుమడు, నా మనమరాలు లహరి వృద్ధాశ్రమంలో ఉంటున్నాము. రెండు సంవత్సరాలయింది. ఇక్కడ ఎలాంటి లోటు లేకుండా మేము ఉంటున్నాము. నేను ఆశ్రమంలో తోచిన పని చేస్తుంటాను.



-లక్ష్మమ్మ

వృద్ధాశ్రమానికి వచ్చి నాలుగేళ్లయింది

లహరి వృద్ధాశ్రమానికి వచ్చి నాలుగేళ్లయింది. నాకు చెముడు. మాటలు సరిగ్గా రావు. ఇక్కడే ఉంటూ వంటా వార్పు చేస్తుంటాను. అందరం కలిసికట్టుగా ఉంటాం. ఖాళీగా ఉండలేక నాకు తోచిన పని చేస్తుంటాను.



-భారతి, పాతబస్తీ

బతికినంత కాలం సేవ చేస్తా..

నేను బ్రతికినంత కాలం వృద్ధులకు, అనాథ పిల్లలకు సేవ చేస్తా. 2011లో లహరి వృద్ధాశ్రమం స్థాపించినప్పటి నుంచి సేవ చేస్తున్నాను. దాతలు వీరిని ఆదుకోడానికి ముందుకు రావాలి.



-రాధిక, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు



చిన్నారికి స్నానం చేయిస్తున్న రాధిక

యమగండాలు తొలగించే దామగుండం రామలింగేశ్వరుడు

పూడూరు: వికారాబాద్ జిల్లా పూడూరు సమీపంలోని దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శిస్తే యమగండాలు కూడా తొలగిపోతాయి. కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకుని అక్కడి గుండంలో స్నానాలాచరించి స్వామి వారిని కొలిస్తే సకల బాధలు తొలగిపోతాయి. సుమారు ఐదు శతాబ్దాల క్రితం నిర్మితమైన ఈ ఆలయం జిల్లా ప్రజల ఆదారాభిమానాలు చూరగొంది. దేవాలయాన్ని సందర్శించి తమ మనసులోని కోర్కెలను వ్యక్తీకరిస్తే నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఏడాది పొడవునా భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని పూజిస్తారు. పచ్చటి చెట్లు, పారే సెలయేర్లు ప్రకృతి రమణీయత అక్కడికి వచ్చే భక్తులను కట్టిపడేస్తుంది. ఏడాది పొడవునా అక్కడి సెలయేర్లలో నీరు పారుతూ ఉంటుంది. భాగ్యనగరవాసులతో పాటు కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి భక్తులు వస్తారు. విద్యార్థులకు వేసవి విడిదిగా విహార యాత్రలకు కూడా ఈ ఆలయ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా ఉగాది పర్వదినానికి ఐదు రోజుల ముందుగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ బ్రహ్మోత్సవాల్లో వేలాదిగా భక్తులు రావడం విశేషం.



రామలింగేశ్వర స్వామి దేవాలయం

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

● టీయూటీఎఫ్ వికారాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి రాజు

ఉద్యోగపర్వం



పరిగి: రాష్ట్రంలోని లక్షా 25 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీయూటీఎఫ్ వికారాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్.రాజు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సీపీఎస్ విధానం ద్వారా 2014 సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారికి పింఛన్ లేకుండా పోయిందని తెలిపారు. రాష్ట్రంలో జీవోలు 653, 654, 655 ద్వారా అమలవుతున్న కొత్త పింఛన్‌ను రద్దు చేయాలి. సీపీఎస్ విధానంలో ఉద్యోగి జీతం నుంచి 10 శాతం తీసుకుని కూడా పదవీ విరమణ తర్వాత పింఛన్ ఇవ్వడం లేదు. ఇదే పాత పింఛన్ విధానంలో జీతంలో నుంచి ఒక్క రూపాయి తీసుకుకోకుండా పింఛన్ అమలు చేస్తున్నారు. ఈ విషయంలో సంఘాల ఒంటెత్తు పోకడలు పోకుండా అన్ని సీపీఎస్ సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కలిసి ఒకే గొడుగు కిందకు వచ్చి సీపీఎస్ రద్దుకు ఎజెండా పోరాటం చేసి సాధించుకోవాలి. కొత్త పింఛనర్లకు చీకటి రోజైన సెప్టెంబర్ ఒకటిన భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించాలి. నిరసనలతో ప్రభుత్వం దిగి వచ్చి పాత పింఛన్ విధానం అమలు చేసే వరకు పోరాటం చేయాలి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కడ్తాల్: కడ్తాల మండలం కర్కల్‌పహాడ్ గ్రామసమీపంలో హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వంగూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ కథనం ప్రకారం వంగూరు మండలానికి చెందిన బండపల్లి కృష్ణతో పాటు మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై హైద్రాబాద్ నుంచి వంగూరు బయలు దేరారు. కర్కల్‌పహాడ్ గ్రామం వద్ద ఎక్వాయిపల్లి నుంచి మైసిగండికి వెళ్తున్న ట్రాక్టర్-ట్రాలీ మధ్య భాగంలో బైక్ ఢీకొని దానిపై ఉన్న కృష్ణయ్య మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఉస్మానియా అసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

కార్పొరేషన్ బ్యాంక్

(భారత ప్రభుత్వరంగ సంస్థ)

జోనల్ ఆఫీస్: 5-9-88/18/88/2, 1వ అంతస్తు, సఫైర్ కాంప్లెక్స్, చాపెల్ రోడ్, హైదరాబాద్-500 001, తెలంగాణ. ఫోన్: 040-23240867

SARFAESI యాక్ట్ 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం చర/స్థిరాస్థుల అమ్మకం

ఇందుమూలంగా కార్పొరేషన్ బ్యాంకు యొక్క అధీకృత అధికారి గారు దిగువ ఋణగ్రహీతలు/హామీదారుల నుండి దిగువ తెలిపిన తదుపరి చార్జీలు & వ్యయములతో సహా బకాయి సొమ్ములు రాబట్టుకొనుటకు సెక్యూర్డు క్రెడిటర్‌గా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేసిన నోటీసు అనుసరించి దిగువ సెక్యూర్డు ఆస్తులను స్వాధీనం చేసికొనియున్నారు. యావన్మందికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంకుకు రావలిసిన బకాయి సొమ్ములు రాబట్టుకొనుటకై "ఎక్కడ ఎలా వున్నది అలానే" మరియు "ఏది ఎలా వుంటే అలానే" అను పద్ధతి అనుసరించి ఇచ్చట తెలిపిన నియమ నిబంధనల ప్రకారం దిగువ ఆస్తులను ఇ-వేలం (SARFAESI యాక్ట్ ప్రకారం) వేయబడును.

వేలం తేది & సమయం: 15-09-017, ఉ॥11-45 నుండి మ॥ 1-15 (10 ని॥ల అపరిమిత ఆటో విస్తరణలతో)

1) శాఖ: సికింద్రాబాద్-గన్‌రాక్ ఎన్‌క్లేవ్ శాఖ, సికింద్రాబాద్, సెల్ : +91 9100953581, ఫోన్ : 040-23447905/ 27844303.

రుణ గ్రహీత(లు) పేరు, చిరునామా: రుణ గ్రహీత నం.1, శ్రీ Md. షఫియుద్దీన్, తండ్రి Md. అజీజుద్దీన్, ఇంటి నం. 10-4-771/82/a/c, సంజయ్‌గాంధీ పార్క్ దగ్గర, హైదరాబాద్-500028, **రుణ గ్రహీత నం. 1 : శ్రీమతి ఫరత్ బాను,** 10-04-721/82/a1, ఓవైసిపుర, C/o. సీమ వాస్టర్, మాసాబ్‌ట్యాంక్, హైదరాబాద్-500 002.

రుణ బకాయి: రూ. 1706380 + అనామతువడ్డీ + ఇతర చార్జీలు.

సెక్యూర్డ్ క్రెడిటార్ : **కార్పొరేషన్ బ్యాంక్, సికింద్రాబాద్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్ శాఖ (635), ప్లాట్ నం. 220, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిక్ రోడ్, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500 009.**

డిమాండ్ ప్రకటన తేది : **29-08-2017,** స్వాధీనతా తేది : **21-01-2009,** ఎకౌంట్ నం. **063500201999952, IFSC కోడ్ : CORP0000635,**

రిజర్వు ధర : **రూ. 5,76,000/- (ఐదు లక్షల డెబ్బై ఆరు వేల రూపాయలు మాత్రమే),**

బయానా : **రూ. 57,600/- (యాభై ఏడు వేల ఆరు వందలు మాత్రమే),**

బిడ్ పెంపుదల విలువ: **రూ. 10,000/-.**

ఆస్తి వివరణ: శ్రీ Md. షఫియుద్దీన్ తండ్రి అజీజుద్దీన్ పేరున, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మండలం, పూడూరు గ్రామం, స్వగృహ కన్‌స్ట్రక్షన్స్ (P) లిమిటెడ్ వెంచర్, "స్వగృహ సాయి లక్ష్మి" వద్ద గల, 150 చ॥గ॥ ప్లాట్ ఏరియాపై 720 చ॥అ నిర్మిత విస్తీర్ణంతో, సర్వే నం. 595, 596లో దక్షిణ భాగం, ప్లాట్ నం. 44 పై అసంపూర్తి నివాసిత భవనం. **సరిహద్దులు:** ఉత్తరం : 44 ఉత్తర భాగం, దక్షిణం : ప్లాట్ నం. 43, తూర్పు : 40 అడుగుల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నం. 53.

తనిఖీ తేది: ముందస్తు సమాచారంతో 01-09-2017 నుండి 14-09-2017 మధ్య.

సంప్రదించాల్సిన వ్యక్తి: **శ్రీ రాణాసంగ్రాంసింగ్, +919100953581/040-23447905/27844303, cb0635@corpbank.co.in**

2) శాఖ : న్యూనల్లకుంట శాఖ, హైదరాబాద్, సెల్ : 9170329 20743, ఫోన్ : 040-27565354.

రుణ గ్రహీత(లు) పేరు, చిరునామా: రుణగ్రహీత: M/s. శ్రీ విద్యా మిల్క్ ప్రొడక్ట్స్, # 5-7/d, సర్వే నం. 390, గుండ్ల పోచంపల్లి గ్రా॥, మేడ్చల్ మం॥, రంగారెడ్డి జిల్లా-500 014, **రుణగ్రహీత : శ్రీ బి. మహేష్ యాదవ్,** తండ్రి బి. బాబు యాదవ్, 4-135, సంజయ్‌గాంధీ నగర్, కౌకూరు గ్రామం, అల్వాల్, సికింద్రాబాద్-500087, **హామీదారు: శ్రీ ఎన్. సర్వేందర్ రెడ్డి,** 4-5-126, కౌకూర్ గ్రామం, మల్కాజిగిరి మండలం, సికింద్రాబాద్, తెలంగాణ-500010 హామీదారు: శ్రీ పి. నవీన్‌కుమార్ 4-1-119, కింది బస్తి, హనుమాన్ టెంపుల్ దగ్గర, కౌకూరు గ్రామం, మల్కాజ్‌గిరి మండలం, సికింద్రాబాద్-500010.

హామీదారు : శ్రీ పి. నవీన్‌గౌడ్, తండ్రి పి. మల్లేష్, 4-1-119, కింది బస్తి, కౌకూర్ గ్రామం, మల్కాజ్‌గిరి మండలం, సికింద్రాబాద్-500 010.

రుణ బకాయి: రూ. 174346832/- + అనామతు వడ్డీ + ఇతర చార్జీలు.

సెక్యూర్డ్ క్రెడిటార్ : **కార్పొరేషన్ బ్యాంక్, హైదరాబాద్, న్యూనల్లకుంట శాఖ (743) 196బి, డోర్ నం. 2-2-1118/1/6, శివం రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-500044.**

డిమాండ్ ప్రకటన తేది : **30-11-2015,** స్వాధీనతా తేది : **29-01-2016.**

స్థిరాస్తి : బయానా రూ. 5508000/- (యాభై ఐదు లక్షల ఎనిమిది వేలు రూపాయలు మాత్రమే)

చరాస్తి : బయానా రూ. 1833700 (పద్దెనిమిది లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)

అకౌంట్ నం. 074300202999952, IFSC కోడ్: CORP0000743

స్థిరాస్తి : రిజర్వు ధర : రూ.55080000/- (ఐదు కోట్ల యాభై లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)

చరాస్తి : రిజర్వు ధర : రూ. 18337000/- (ఒక కోటి ఎనభై మూడు లక్షల ముప్పై ఏడు వేల రూపాయలు మాత్రమే)

బిడ్ పెంపుదల విలువ : రూ. 100000/-

ఆస్తి వివరణ: స్థిరాస్తి : శ్రీ బాతుల మహేష్ యాదవ్, తండ్రి శ్రీ బాబు యాదవ్ పేరున, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం, గ్రామ పంచాయతీ వద్ద గల, ఎ॥ 4-28 గంటల విస్తీర్ణం, సర్వే నం. 422లో ఖాళీ భూమి. **సరిహద్దులు:** ఉత్తరం : సర్వే నం. 426లోని భూమి, దక్షిణం : పొరుగువారి భూమి, తూర్పు: విక్రయదారు నం.1 వ్యవసాయ భూమి, పడమర: రైస్ మిల్

చరాస్తి: M/s. శ్రీ విద్యా మిల్క్ ప్రొడక్ట్స్ పేరున హైదరాబాద్-500014, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్ల పోచంపల్లి గ్రామం, సర్వే నం.390, M/s. శ్రీ విద్యా మిల్క్ ప్రొడక్ట్స్ వద్ద గల మెషినరీ ఐటంలు 25 (38నంబర్లు)

తనిఖీ తేది: ముందస్తు సమాచారంతో 01.09.2017 నుండి 14.09.2017 మధ్య

సంప్రదించాల్సిన వ్యక్తి: **శ్రీ D. సత్యనారాయణ రెడ్డి, +9170329 20743 / 040-27565354, cb0743@coporbank.co.in**

గమనిక: **S.A. నం.72/2016 ప్రకారం కోర్టు అంతిమ తీర్పుకు లోబడి ఇ-వేలం.**

3) శాఖ: సికింద్రాబాద్-M.G. రోడ్ శాఖ, సికింద్రాబాద్, సెల్ +91 97792 38752, ఫోన్: 040-27894143

రుణగ్రహీత(లు) పేరు, చిరునామాలు: రుణగ్రహీత: M/s. పద్మాపౌల్ట్రీ, ప్లాట్ నం.18/ఫ్లాట్ నం.101, క్రాంతిహిల్స్, వనస్థలిపురం, హైదరాబాద్-500070, హామీదారు: శ్రీ రొక్కం జనార్ధన్ రెడ్డి, ఫ్లాట్ నం.101, మారుతి జువెల్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నం.18, సుష్మా థియేటర్ దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్-500070, హామీదారు: శ్రీ రొక్కం చంద్రకాంత్ రెడ్డి, ఫ్లాట్ నం.101, మారుతీ జువెల్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నం.18, సుష్మా థియేటర్ దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్-500070, హామీదారు: శ్రీ రొక్కం బాల్ రెడ్డి, 1-50, గండిచెరువు గ్రామం, హయత్‌నగర్ మండలం, కోహెడ పోస్ట్, రంగారెడ్డి జిల్లా-501511, హామీదారు: శ్రీ ఓ. కాశీరాంరెడ్డి, ప్లాట్ నం.44/a, 45/b, సర్వే నం.505/2, ఓర్ల శంకరమ్మ కాలనీ, కాప్రా, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా-500062.

రుణ బకాయి బాకీ: రూ.67194065/- + అనామతు వడ్డీ + ఇతర చార్జీలు.

సెక్యూర్డ్ క్రెడిటార్: **కార్పొరేషన్ బ్యాంక్, సికింద్రాబాద్, M.G. రోడ్ (044) D.No.1-2-235, G&H, పార్క్‌లేన్, మహాత్మ గాంధీ రోడ్, P.B.No.1546, సికింద్రాబాద్-500003.**

డిమాండ్ ప్రకటన తేది:**11.05.2017,** స్వాధీనతా తేది:**03.08.2017.**

ఆస్తి-1: బయానా: **రూ.310000/- (మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)**

ఆస్తి-2: బయానా: **రూ.493000/- (నాలుగు లక్షల తొంభై మూడు వేల రూపాయలు మాత్రమే)**

అకౌంట్ నం.**044000201999952,** IFSC కోడ్-**CORP 0000044.**

ఆస్తి-1: రిజర్వు ధర: **రూ.3100000/- (ముప్పై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)**

ఆస్తి-2: రిజర్వు ధర: రూ.4930000/- (నలభై తొమ్మిది లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)

బిడ్ పెంపుదల విలువ: **రూ.25000/-**

ఆస్తి వివరణ: ఆస్తి-1, శ్రీ రొక్కం జనార్ధన్ రెడ్డి తండ్రి స్వర్గీయ పెంటారెడ్డి పేరున, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, ఖుర్ద్ గ్రామం, సాహెబ్ నగర్, క్రాంతిహిల్స్ కాలనీ వద్ద గల 600 చ.గ. అవిభాజ్య వాటా భూమిలో 60 చ.గ. విస్తీర్ణం గల బ్లాక్ నం.5, వార్డ్ నం.5, సర్వే నం.51, ప్లాట్ నం.18 పై "మారుతీ జువెల్స్" మొదటి అంతస్తులో నివాసిత ఫ్లాట్ నం.101, **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: మెట్లు, లిఫ్ట్ & కారిడార్

ఆస్తి 2: ఓ. కాశీరామ్‌రెడ్డి తండ్రి శ్రీ హనుమంత్‌రెడ్డి పేరున తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా గ్రామము, ఓర్ల శంకరమ్మ కాలనీ వద్ద గల 157.5 చ.గ. విస్తీర్ణం సర్వే నం. 505/2లో ప్లాట్ నం. 44/ఎ & 45/బి భాగంపై నివాస ఇం.నం. 1-1-104. **సరిహద్దులు:ఉత్తరం:** 60 అ. వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** ప్లాట్ నం. 45/ఎ ఇల్లు, **పడమర:** ప్లాట్ నం. 44/బి ఇల్లు.

తనిఖీ తేది: ముందస్తు సమాచారంతో 01.09.2017 నుండి 14.09.2017 మధ్య.

4) శాఖ: కొంపల్లి శాఖ, కొంపల్లి శాఖ, సెల్: +91 96768 68319.

రుణగ్రహీత(లు) పేరు, చిరునామాలు: రుణగ్రహీత నం.1: శ్రీ పి. **రవీందర్ యాదవ్ తండ్రి స్వర్గీయ** పి.రాజన్న **యాదవ్, ఫ్లాట్ నం.403, నాగా టవర్స్, మహాలక్ష్మి నగర్, నిజామాబాద్-503001, రుణగ్రహీత నం.2: Mrs.** పి. **సంధ్యారాణి, ఫ్లాట్ నం.403, నాగాటవర్స్, మహాలక్ష్మి నగర్, నిజామాబాద్-503001.**

రుణబకాయి : రూ.2873170/- + అనామతు వడ్డీ + ఇతర చార్జీలు.

సెక్యూర్డ్ క్రెడిటార్: **కార్పొరేషన్ బ్యాంక్, కొంపల్లి శాఖ (1618) అప్పర్ గ్రౌడ్ ఫ్లోర్, సర్వే నం.161/b, N.H.:7,** మైన్ రోడ్ కొంపల్లి, **కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా-500014.**

డిమాండ్ ప్రకటన **తేది: 03.02.2015,** స్వాధీనతా **తేది:20.05.2015,** అకౌంట్ నం.**161801601999952,** IFSC కోడ్-**CORP0001618,**

రిజర్వు ధర: రూ.2075000/- (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే), బయానా: రూ.207500/- (రెండు లక్షల ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే). బిడ్ పెంపుదల విలువ: రూ.25000/-

ఆస్తి వివరణ: శ్రీ P. రవీందర్ యాదవ్ తండ్రి శ్రీ స్వర్గీయ పి. రాజన్న యాదవ్‌కు చెందిన 2986 చ.గ.లలో 48.33 చ.గ. విస్తీర్ణం భూమిలో అవిభాజ్య వాటాతో కలుపుకుని ఒక కారు పార్కింగ్ మరియు కామన్ ఏరియాలతో కలుపుకుని 1245 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, దూలపల్లి గ్రామంలో "గంగాస్థానం" పేరు గల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లలో గల సర్వే నం.181లోని "సంజన్నాస్ లేవ్ వ్యూ" పేరు గల అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తుపై (సెల్లారుపై, స్టిల్ట్ & ఫస్ట్ లెవల్)

పై నం.201 నివాసిత ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 6'6" కారిడారు, దక్షిణం:6'6" కారిడార్, తూర్పు: స్టైర్ కేస్, ఖాళీ ప్రదేశం: పడమర: ఖాళీ ప్రదేశం.

తనిఖీ తేది: ముందస్తు సమాచారంతో 01.09.2017 నుండి 14.09.2017 మధ్య.

సంప్రదించు వ్యక్తి : **శ్రీ ఆర్.అనిరుధ్, +91 96768 68319, cb1618@corobank.co.in,**

5) శాఖ: కొంపల్లి శాఖ, కొంపల్లి శాఖ కొంపల్లి శాఖ సెల్ +91 96768 68319.

రుణగ్రహీత(లు) పేరు, చిరునామా: రుణగ్రహీత నం.1: శ్రీ పుర్రి ప్రశాంత్ గౌడ్, ప్లాట్ నం.68, బౌద్ధనగర్, శ్రీ దుర్గా ఎస్టేట్స్, సుచిత్ర, హైదరాబాద్500055, రుణగ్రహీత నం.2: శ్రీ పుర్రి ప్రవీణ్ గౌడ్, ప్లాట్ నం.68, బౌద్ధనగర్, శ్రీ దుర్గా ఎస్టేట్స్, సుచిత్ర, హైదరాబాద్-500053, రుణగ్రహీత నం.3: Mrs. పుర్రి శ్వేత, ప్లాట్ నం.68, బౌద్ధనగర్, శ్రీదుర్గా ఎస్టేట్స్, సుచిత్ర, హైదరాబాద్-500055.

రుణ బకాయి: రూ.2059946/- + అనామతు వడ్డీ + ఇతర చార్జీలు.

సెక్యూర్డ్ క్రెడిటార్: **కార్పొరేషన్ బ్యాంక్, కొంపల్లి శాఖ (1618), అప్పర్ గ్రౌడ్ ఫ్లోర్, సర్వే నం.161/b, N.H.7,** మెయిన్ రోడ్, **కొంపల్లి, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి, జిల్లా-500014.**

డిమాండ్ ప్రకటన తేది:**19.01.2015,** స్వాధీనతా తేది: **20.05.2015,** అకౌంట్ **161801601999952,** IFSC కోడ్-**CORP0001618,**

రిజర్వు ధర: రూ.1196000/- (పదకొండు లక్షల తొంభై ఆరు వేల రూపాయలు మాత్రమే) బయానా: రూ.119600/- (ఒక లక్ష పంతొమ్మిది వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల విలువ: రూ:20000/-.

ఆస్తి వివరణ: శ్రీ పుర్రి ప్రశాంత్ గౌడ్ మరియు శ్రీ పుర్రి ప్రవీణ్ గౌడ్ పేరున గల రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మండలం, మేడ్చల్ నగర పంచాయతీ, బృందావన్ నగర్ కాలనీ వద్ద గల 134.75 చ.గ. విస్తీర్ణం గల భూమి, బ్లాక్ నం.7, సర్వే నం.933, 934లలో ప్లాట్ నం.30పై ఇం.నం.7-184/31 గల నివాసిత భవనం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.31, దక్షిణం: ప్లాట్ నం.29, తూర్పు: పొరుగు వారి భూమి, పడమర: 20' వెడల్పు రోడ్,

తనిఖీ తేది: ముందస్తు సమాచారంతో 01.09.2017 నుండి 14.09.2017 మధ్య.

సంప్రదించాల్సిన వ్యక్తి: **శ్రీ ఆర్. అనిరుధ్, + 91 96768 68319, cb1618@corpbank.co.in.**

నియమనిబంధనలు: (1) ఇ-వేలం **"ఎక్కడ ఎలా వున్నది" అలానే మరియు" "ఏది ఎలా వుంటే అలా"**అను పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడును. **(2) 10 నిముషాల అపరిమిత విస్తరణతో ఉ.11.45 నుండి మ.1.15 వరకు 15.09.2017న పోర్టల్ https://corp-bank.auctiontiger.net** ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. **(3)** ఇ-వేలం యొక్క వివరములతో కూడిన పద్ధతి మరియు నియమ నిబంధనలు యందు ఆసక్తి గల బిడ్డర్లు **https://corpbank.auctiontiger.net M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, (ఆక్షన్ టైగర్), నం.3-6-259, 3వ అంతస్తు, ఫ్లాట్ నం.301 స్వాన్ చాంబర్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029 ఫోన్ నం.+ 91 8341410158, టోల్ ఫ్రీ నంబర్: 1800 103 5342, హెల్ప్ నం.(లు): శ్రీ పార్థివ్ త్రివేది, సంప్రదించు నం.+ 91 9979543878, + 91 7941072407/408/409,** ఇ-మెయిల్ **ID: telangana@auctiontiger.net** మరియు **support@auctiontiger.net, శ్రీ భాస్కర్ దుబ్బాక (హైదరాబాద్), + 91 8341410158, telangana@auctiontiger.net** & బిజినెస్ రూల్ డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకోనవచ్చును. **(4)** కాగోరు కొనుగోలుదారు/బిడ్డరు అధీకృత అధికారి, కార్పొరేషన్ బ్యాంక్ **వరంగల్ శాఖ (184)** యొక్క పైన తెలుపబడిన సంబంధిత ఖాతాలో NEFT/RTGS లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో బయానాను 14.09.2017న సా.5.00గం.కు లేదా ఆలోగా దాఖలు చేయవలసిందిగా కోరబడుచున్నారు మరియు వారి పేరును **https://corpbank.auctiontiger.net** వద్ద నమోదు చేసుకోనవలెను మరియు ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవలెను. మరియు **M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), నం.3-6-259, 3వ అంతస్తు, ఫ్లాట్ నం.301, స్వాన్ చాంబర్స్, హిమయత్‌నగర్, హైదరాబాద్-500029 ఫోన్ నం.+ 91 8341410158, టోల్ ఫ్రీ నం.1800 103 5342, హెల్ప్ నం.(లు): శ్రీ పార్థివ్ త్రివేది, సంప్రదించు నం.: + 91 9979543878/ + 91 7941072407/408/409,** ఇ-మెయిల్ ఐడి: **telangana@auctiontiger.net** మరియు **support@auctiontiger.net, శ్రీ భాస్కర్ దుబ్బాక (హైదరాబాద్), + 91 8341410158, telangana@auctiontiger.net,** నుండి ఇ-వేలంపై ట్రైనింగ్/ఆన్‌లైన్ ట్రైనింగ్ పొందవచ్చును. **(5)** అధీకృత అధికారి వద్ద గల సమాచారము & వివరాల మేరకు సదరు ఆస్తిపై ఏ విధమైన తాకట్టు రుణభారాలు లేవు. అయినా ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా తాకట్టు రుణభారాలు వేలం ఆస్తి టైటిల్ & క్లెయిమ్‌లు / హక్కులు / ఆస్తికి సంబంధించిన బకాయిలు మొ. అన్ని వివరములు బిడ్ సమర్పణ ముందుగా తెలుసుకొనవలెను. ఆస్తి అమ్మకము కొరకు బ్యాంకునకు ఏవిధమైన నిబద్ధత లేదా ప్రాతినిధ్యము ఇ-వేలం ప్రకటన నిర్వహించలేదు. లేదా నిర్వహించినట్లు భావించరాదు. అధీకృత అధికారి / సెక్యూర్డు క్రెడిటార్ ఏవిధంగాను మూడవ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కు/ బకాయిలకు బాధ్యులు కారు. **(6)** విజేతగా ప్రకటించబడిన బిడ్డరు అమ్మకం విలువకు 25% (ఇరవై ఐదు శాతం) చెల్లించవలెను. వెంటనే చెల్లించిన ధరావత్తు తగ్గించుకొనవలెను. మిగిలిన శాతం సొమ్మును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. **(7)** తగినదని భావించిన ఏ కారణంగానైనా లేదా ఏ కారణం తెలియజేయకుండానే అమ్మకం రద్దు చేయు హక్కు బ్యాంకు కలిగి ఉంది. **(8)** అక్కడికక్కడే అమ్మకం ధరలో 25% చెల్లించుటలో గెలుపొందిన బిడ్డర్లు విఫలమైన సందర్భంలో అతనిచే డిపాజిట్ చేయబడిన బయానాను సెక్యూరిటీ క్రెడిటార్ స్వాధీనం చేసుకుంటారు. స్వీకరించిన బిడ్ రద్దు ఆవుతుంది. **(9) ఈ ప్రచురణ రుణగ్రహీత & హామీదారులకు జారీ చేసిన 30 రోజులలో నోటీసు కూడా పరిగణించబడుతుంది.**

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 09.08.2017

సం/- అధీకృత అధికారి,
కార్పొరేషన్ బ్యాంక్



రెయిన్‌బో పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. చిన్నారులు ఉట్టికొట్టారు. ఎంతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. కరస్పాండెంట్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.
-శంకర్‌పల్లి

మిషన్ భగీరథతో ఇంటింటికి నీళ్లు

● ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి మంచినీళ్లు రానున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శంకర్‌పల్లిలోని ప్రాథమిక ఆసుపత్రి వెనకాల శనివారం మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ప్రాంరంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ, కాకతీయలతో ప్రజలకు ఎంతో మేలు కలుగనుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం పింఛన్లు ఇస్తుండగా, డబుల్‌బెడ్ రూం ఇళ్లను ఇవ్వనుందని అన్నారు. సంక్షేమ రంగంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ముందంజలో ఉందని అన్నారు. అర్హులైన పేద మహిళల పెళ్లి ఖర్చుల కోసం డబ్బులను ఇవ్వడం జరుగుతున్నదని స్పష్టం చేశారు. తెలంగాణలో పల్లెలు గణనీయమైన అభివృద్ధి సాధించాయని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దండు రాజేశ్వర్, సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీ అశోక్‌కుమార్, మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేరి అనంత్‌రెడ్డి, నాయకులు విఠలయ్య, బొమ్మనగారి క్రిష్ణ, దండు సంతోష్, పార్శి బాలక్రిష్ణ, రాంరెడ్డి, శ్రీనాథ్ గౌడ్, క్రిష్ణారెడ్డి, మధు, శ్రీధర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, పాండు, శ్రీరాములు తదితరులు ఉన్నారు.



మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

భక్తులతో కిటకటలాడిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం

చేవెళ్ల రూరల్ : శ్రావణ మాసం సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. శ్రావణ శనివారం కావడంతో వివిధ గ్రామాల నుంచి భక్తులు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్నాం దేవాలయంలో స్వామివారిని పల్లకీ సేవలో ఊరేగింపు నిర్వహించారు. అయితే దేవాదాయ శాఖ జిల్లా పశ్చిమా విభాగం పరిశీలకుడు మధుబాబు కుటుంబ సమేతంగా హాజరై దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి పల్లకీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో శ్రీనివాస్, ఫౌండర్‌ట్రస్టు వామానాచార్యులు, పూజారులు కన్నా, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ దేవుని విజయలక్ష్మీ శర్వలింగం, రజక సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ జె. మల్లేష్, వివిధ గ్రామాల భక్తులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ కార్యాలయంలో పాము



షాబాద్: షాబాద్ విద్యుత్ కార్యాలయంలోకి శనివారం పాము చొరబడింది. వివరాలోకి వెళ్తే షాబాద్ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సాయంత్రవేళ పాము వచ్చినట్లు విద్యుత్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. దీంతో పామును చంపివేశామన్నారు. విద్యుత్ కార్యాలయం చుట్టు పొదలు, చెట్టు ఉందటం వల్లనే ఈ పాము వచ్చినట్లు సిబ్బంది తెలిపారు.

'ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి'

చేవెళ్ల రూరల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడుకోవాలని చేవెళ్ల ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపారు. హరితహారంలో భాగంగా శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లు ఉంటేనే మానవుని మనుగడ కొనసాగుతుందన్నారు. పోలీస్ శాఖ తరపున డిగ్రీ కళాశాలకు 250 మొక్కలు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. కళాశాల ఆవరణతో పాటుగా ఇంటివద్ద ఖాళీ స్థలం ఉంటే మొక్కలు పెంచుకునేందుకు విద్యార్థులు ఆసక్తిని చూపాలన్నారు. సమావేశంలో ఎస్సైలు హన్మంత్‌రెడ్డి, భీంరావు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏడాది చివరి నాటికి పంచాయతీకి మిషన్ భగీరథ ద్వారా నీరు

● దామర్లపల్లి సర్పంచ్ పోచమ్మ

షాబాద్ : ఏడాది చివరి నాటికి గ్రామ పంచాయతీకి మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తామని దామర్లపల్లి సర్పంచ్ పోచమ్మ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని నాందర్‌ఖాన్‌పేట్, లింగారెడ్డిగూడ, పేదవేడు గ్రామాలలో మిషన్ భగీరథలో భాగంగా నిర్మిస్తున్న తాగునీటి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక్కోక్కటి 40వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంకులను నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమం లో ఎంపీటీసీ బుచమ్మ, వార్డు సభ్యులు యాదమ్మ, పుష్పమ్మ, గ్రామస్థులు యాదయ్య, కేసారం కృష్ణ, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'బాలికల్లో సృజనాత్మకతను వెలికితీయాలి'

ముందుకు వచ్చిన 'వాయిస్ ఫర్ గల్స్' స్వచ్ఛంద సంస్థ

చేవెళ్ల రూరల్ : గ్రామీణ ప్రాతంలో పేద విద్యార్థినులు చదువుతున్న కస్తుర్బా గాంధీ పాఠశాలలోని విద్యార్థినుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసి మంచి ఫలితాలు సాధించేందుకుగాను వాయిస్ ఫర్ గల్స్ అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారుల ప్రత్యేక చొరవతో ఆ సంస్థలో శిక్షణ తీసుకున్న సభ్యులను చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు పంపించింది. ఈ మేరకు సంస్థ కో-ఆర్డినేటర్ ప్రణవి ఆద్వర్యంలో సభ్యులు సౌమ్య, చైతన్య, సృజన్, స్వప్న, సమాజ్ఞ, ప్రతుష్యలు పాఠశాలలోనే 10 రోజుల పాటు ఉంటూ 8వ, 9వ, 10వ తరగతి బాలికల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీయటం, పెంపొందించడం, ప్రతిభకు సానపెట్టడం వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలను నేర్పించడం జరుగుతుందని కో-ఆర్డినేటర్ ప్రణవీ తెలిపారు. ఈమేరకు శనివారం పాఠశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపాల్ శ్వేతరెడ్డితో కలిసి ఆమె మాట్లాడుతూ... కస్తుర్బా గాంధీ పాఠశాలలోని బాలికలకు మొదట పరిచయం(ప్రస్తుతం), దిశ (శీతకాలం), సఖీ (వేసవికాలం)లల్లో వాయిస్ ఫర్ గల్స్ స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాలు మూడు దఫాలుగా చేపట్టడం జరుగుతుందన్నారు.



ఆటల రూపంలో నేర్చుకుంటున్న విద్యార్థినులు

'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

చేవెళ్ల రూరల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ బి. జంగారెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాయలంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని 5 మండలాలుగా బూత్‌లెవల్ కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు బాస్కర్‌రెడ్డి, ప్రకాశ్, జిల్లా నాయకులు ప్రతాప్‌రెడ్డి, కిష్టరెడ్డి తదితరులు ఉన్నారు.

'వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించాలి'

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : మెడికల్ క్యాంపుల్లో వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వివిచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నాగార్జున శ్రీనివాసచారి తెలిపారు. జిల్లాలోని వనస్థలీపురం ఏరియా ఆసుపత్రిలో బుద్ధిమాంద్యుల వికలాంగుల మెడికల్ బోర్డు క్యాంపును నిర్వహించింది. ఈ క్యాంపుకు హాజరైన వారు మాట్లాడుతూ, మెడికల్ క్యాంపుల్లో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయటం లేదని ఆరోపించారు. వనస్తలీపురం, కొండాపూర్ మెడికల్ బోర్డులకు ఇన్‌చార్జిలుగా వికలాంగుల మీద అనుభవం ఉన్న సిబ్బందిని నియమించాలని కోరారు.

'సంపూర్ణ అక్షరాస్యత సాధనలో దేశం వెనుకంజ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : సంపూర్ణ అక్షరాస్యత సాధనలో మన దేశం వెనకబడిందని ఎస్‌టీఎఫ్ఐ జాతీయ నాయకురాలు మోత్కూరి సంయుక్త అన్నారు. ఎల్బీనగర్‌లో రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు పూర్తవుతున్నా భారతదేశం కంటే.. తర్వాత స్వాతంత్ర్యం పొందిన శ్రీలంక, మలేషియా, ఇండోనేషియా వంటి దేశాలు అక్షరాస్యతలోను, మానవాభివృద్ధిలో మన కంటే ముందున్నట్లు చెప్పారు. ఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ, నేడు ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగి ఉన్న దేశం భారతదేశమని చెప్పారు.

తెలంగాణ ప్రోత్సాహక అవార్డుకు ఎంపికైన విశ్వనాథ్‌గుప్తా

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : ఉద్యోగుల ప్రతిభకు పట్టం కడుతూ అంకితభావంతో, నిబద్దతతో పనిచేసే ఉద్యోగులకు పంద్రాగస్టు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జీవో 164 ద్వారా ప్రకటించిన ప్రోత్సాహక అవార్డుకు గ్రూప్-11 విభాగం నుంచి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్‌గుప్తా ఎంపికయ్యారు.



వర్షాలు బాగా కురిపించాలని గ్రామస్థులు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామస్థులు, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, ఎంపీటీసీ బుర్ల సుమలత, సర్పంచ్ సువర్ణ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జాలాభిషేకం చేశారు. వర్షాలు విస్తరంగా కురువాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.
-చేవెళ్ల రూరల్

అన్నమరాజు రామబ్రహ్మ సత్యమాంబ ఆరాధనోత్సవాలు

మొయినాబాద్: మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లిలో శ్రీ అన్నమరాజు రామబ్రహ్మ సత్యమాంబ ఆరాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తనలు నిర్వహించారు. అనంతరం మహాపూజ, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్వెర్తి గ్రామానికి చెందిన పూజారి సుగుణాకర్‌రావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



భజన మండలి సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్థులు

ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలు



పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. శ్రావణ మూడో శనివారాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు, అభిషేకాలు కొనసాగాయి. భక్తులతో ఆలయం కిక్కిరిసింది. మండలంలోని వివిధ దేవాలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. - (ఆమనగల్లు)

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

● రక్తదానానికి యువత ముందుకు రావాలి : ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



రక్తదానం చేస్తున్న నాయకులు, స్థానికులు

ఆమనగల్లు : ప్రజారోగ్య పరిరక్షణకు, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు బడ్జెట్‌లో పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో శనివారం లయన్స్‌క్లబ్ సభ్యుడు పోతిరెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జడ్పీటీసీ నర్సింహ, సింగిల్ విండో ఛైర్మన్ గట్ల కేశవరెడ్డి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ ఉప్పల వెంకటేష్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యనారాయణలతో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 36 మంది యువతీ, యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రాణ పాయ స్థితిలో ఉన్న తోటి ప్రాణిని కాపా డడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. నేత్ర, రక్త, అవయవ దానాలపై ప్రజలు అపోహలు వీడాలని ఆయన సూచించారు. ఆర్థిక ఇబ్బందుల మూలంగా వైద్య సౌకర్యానికి నోచుకొని మారుమూల గ్రామాల, తండాల ప్రజలకు వైద్యశిబిరాల ద్వారా ఉచిత వైద్య సేవలందించేందుకు ప్రైవేట్ ఆసుప త్రుల నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నారాయణ రెడ్డి సూచించారు. లయన్స్‌క్లబ్ సేవలను ఆయన కొనియాడారు నిర్వాహకులు అంజిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మనోరమ, స్రవంతి, క్లబ్ కార్యదర్శి మోహన్ రెడ్డి, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, సభ్యులు పాండురెడ్డి, రాంరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

సన్మార్గంతోనే దైవానుగ్రహం

సన్మార్గంతోనే దైవానుగ్రహం లభిస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సమాజ శాంతి కోసం ప్రతి ఒక్కరు దైవచింతన, ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవాలని ఆయన కోరారు. తలకొండపల్లి మండలం రామకృష్ణాపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తొలి వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆంజనేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగిల్‌విండో ఛైర్మన్ గట్ల కేశవ రెడ్డి ఆధ్వర్యంలో హోమాలు, యజ్ఞాలు నిర్వహించారు. మహిళలు వేడుకల్లో పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకు న్నారు. అతిథులకు కేశవ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. జడ్పీటీసీ నర్సింహ, మాజీ సర్పంచ్ ఉప్పల వెంకటేష్, నాయకులు అంజిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మనోరమ, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, మోహన్ రెడ్డి, కండె సత్యం, మధుసూదన్‌రెడ్డి, పాండురంగారెడ్డి ,రాంరెడ్డి, కసిరెడ్డి వెంకట్ రెడ్డి, కాయితీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి'



శిక్షణ ఇస్తున్న సంస్థ కో-ఆర్డినేటర్ సుమన

మాడ్గుల : చదువుతో పాటు అన్ని రంగాలలో బాలికలు ముందుండాలని వాయిస్ ఫర్ గర్ల్స్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ సుమన విద్యార్థులకు సూచించారు. బాలికలు తమతమ హక్కుల గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. మాడ్గుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు శనివారం జీవన నైపుణ్య, సృజనాత్మకత, స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చారు. సమాజంలో బాలికలకు ఎదురయ్యే సమస్యలను ఎలా నేర్చుకోవాలో నేర్పుతామని కో-ఆర్డినేటర్ సుమన తెలిపారు. సమాజంలో బాలికలకు చదువు చాలా ముఖ్యమైనదని చెప్పారు. కస్తూర్బా ప్రిన్సిపాల్ రేఖ, సంస్థ కౌన్సిలర్లు యూస్రీరాణి, కలోడ, దివ్య, మంగ తదితరులు పాల్గొన్నారు.

'8 గంటల పని విధానం కల్పించాలి'

కడ్తాల్ : జీడిఎస్‌ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఏఐజి డిఎస్‌యులో సభ్యులుగా చేరాలని ఆలిండియా డాక్‌సేవక్ యూనియన్ వనపర్తి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ రవి అన్నారు. శనివారం కడ్తాల పోస్టాఫీస్ వద్ద యూనియన్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జీడిఎస్‌లకు 8 గంటల పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని ఢిల్లీ ,మద్రాస్ కోర్టుల తీర్పును అనుసరించి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో పాల్గొనాలని రవి పిలుపు నిచ్చారు.

అదనపు బ్యాంకుల ఏర్పాటుకు వినతి

మాడ్గుల : మాడ్గుల మండల కేంద్రంలో అదనపు ఆంధ్రాబ్యాంక్ శాఖను నెలకొల్పాలని మండల ప్రజలు కోరుతున్నారు. మాడ్గుల మండలంలోని ఇర్విన్, కొల్కులపల్లిలో ఏపిజీవిబి , మాడ్గులలో ఎస్‌బిఐ బ్యాంకులు ఉన్నాయి. వాటి పరిధిలో ఉన్న గ్రామాల ఖాతాదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంట రుణాల కోసం నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిరగాల్సివస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని బ్యాంకుల వద్ద ఖాతాదారులు ఎప్పుడు క్యూ కట్టి కన్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాడ్గుల మండల కేంద్రంలో ఆంధ్రాబ్యాంక్‌ను నెలకొల్పాలని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఆర్కపల్లిలో ఏపిజీవిబి బ్యాంక్‌ను నెలకొల్పితే సుద్దపల్లి, అన్నెబోయిన్‌పల్లి, కూబ్యతండా,అందుగుల ,నర్సంపల్లి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా గణేశ్



గణేశ్‌ను అభినందిస్తున్న సేవా సంఘం నాయకులు

ఆమనగల్లు : నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడిగా మంగళపల్లి గ్రామానికి చెందిన కానుగుల గణేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలోని నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో పట్టణ నాయీబ్రాహ్మణుల సమావేశం నిర్వహించారు. నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కానుగుల దశరథం, ఆమనగల్లు మండల అధ్యక్షుడు పెరికేటి యాదయ్యల సమక్షంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షునిగా కానుగుల గణేశ్, ఉపాధ్యక్షులుగా జంపుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా జాజాల రామకృష్ణ, కోశాధికారిగా జంపుల పాండు, సహాయ కార్యదర్శిగా గడెల శ్రీరాములు, కార్యవర్గ సభ్యులుగా బాలు, శేఖర్, సురేష్, ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవర కొండ రమేష్, రామచంద్రయ్య, బాలయ్య, అంజయ్య, రామస్వామి, మల్లేశ్, జంపుల యాదగిరి, బిక్షపతి, కృష్ణయ్య, శ్రీను, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు ఆలయాల ముస్తాబు

కడ్తాల్ : మండల కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించే బోనాల వేడుకలకు ఆలయాలను ముస్తాబు చేశారు. 13 నుంచి 15 వరకు బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి. 13న బీరప్ప,కామరావతి,పెద్దమ్మ, ఈదమ్మ, మడేల్ స్వామి,14న పోచమ్మ, 15న ఎల్లమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వేణుగోపాల్ తెలిపారు.

నిస్వార్థ సేవకులకు చిరస్థాయి గుర్తింపు

● మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



నివాళులర్పిస్తున్న దాస్, ఎమ్మెల్యే

ఆమనగల్లు : మనుషులు జీవిత కాలంలో చేసిన మంచి పనులు మరణానంతరం కూడా కీర్తించబడుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి, మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్‌దాస్, మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు. స్వార్థం లేని వ్యక్తులకు, నిస్వార్థ సేవాపరులకు సమాజంలో చిరస్థాయి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. కోనాపూర్ గ్రామంలో శనివారం ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొడుగు పర్వతాలు సంస్మరణ సభ నిర్వహించారు. భగత్‌సింగ్ కారు డ్రైవర్స్ యూనియన్, అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి తదిత నేతలు హాజరయ్యారు. పర్వతాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నేనావత్ బీక్యానాయక్, మాజీ ఎంపిపి పాలకుర్ల బుగ్గయ్యగౌడ్, ఎంపిటిసిలు లక్ష్మయ్య, వెంకటేశ్, సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ, టిఆర్ఎస్ నాయకులు బాలాజీసింగ్, హన్మనాయక్, తులసీరాం నాయక్, వాస్‌దేవ్‌పూర్ సర్పంచ్ నంద్యానాయక్, మంగళపల్లి మాజీ సర్పంచ్ జంగయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సురేశ్‌నాయక్, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు





స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కడ్తాల మండలం ముద్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థి, విద్యార్థులకు వివిధ ఆటల, పాటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, షటిల్, కోకో పోటీలు ఏర్పాటు చేశారు. హెచ్ఎం ఎంఈవో రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోపాల్‌జీ, రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. కౌమారదశలో జరిగే మార్పుల గురించి కోఆర్డినేటర్ శిల్ప వివరించారు. లోగో ఆకృతిలో విద్యార్థులను కూర్చోబెట్టిన విధానం ఆకట్టుకుంది. - (ఆమనగల్లు)

కాంగ్రెస్‌కు పూర్వవైభవం ఖాయం : ఎమ్మెల్యే



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వంశీచంద్ రెడ్డి

కడ్తాల్ : రాష్ట్రంలోని టిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు ప్రజా విశ్వాసం కోల్పోయాయని కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని ఎన్నికలు ఎప్పుడు జరిగిన కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కడ్తాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి వంశీచంద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడే పేదలకు మేలు జరిగి గ్రామాలు అభివృద్ధి చెందాయని వంశీచంద్ రెడ్డి పేర్కొన్నారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్అధ్యక్షుడు నేనావత్ బీక్యానాయక్, ఎంపిటిసి చేగూరి వెంకటేశ్, గురిగళ్ల లక్ష్మయ్య, సర్పంచ్‌లు నర్సింహ, నరేందర్, రాములు నాయక్, యాదయ్య, నాయకులు యాదయ్య గౌడ్, హీరానాయక్, బాల్‌రాజ్, లక్‌పతి నాయక్, యాదగిరి, దేప్లావత్ మోత్య నాయక్, కేశవులు, నర్సింహ, రాంచందర్, వెంకటరమణ, మల్లేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

● బీజేపీ ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు చిల్లాపురం మధు



మంచాల : అర్హులైన నిరుపేదలందరికీ రేషన్‌కార్డులు మంజూరుచేయాలని బీజేపీ అనుబంధ ఓబీసీ మంచాల మండల ఉపాధ్యక్షుడు చిల్లాపురం మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మంచాలలో ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామాల్లో అనేకమందికి రేషన్‌కార్డులు లేక నిత్యావసర సరుకులు అందడంలేదని చెప్పారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రికార్డు స్థాయిలో మెట్ట, వాణిజ్య పంటలు

● ఖరీఫ్ సాగులో అన్నదాతలు బిజీబిజీ

మంచాల : తొలకరి మొదలు ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా కురుస్తున్నాయి. గడిచిన రెండు నెలల్లో సాధారణ వర్షపాతానికి మించి వర్షాలు కురవడంతో ఖరీఫ్‌సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే మధ్యలో 20 రోజులపాటు వర్షాల జాడే లేకుండా పోవడంతో మెట్టపంటలు కొద్దిమేర దెబ్బతి న్నాయి. తాజాగా గత మూడురోజులుగా మండలంలో మోస్తరు వర్షాలు కురుస్తుండడంతో మళ్లీ పంటలు జీవం పోసుకుంటున్నాయి. దీంతో అన్నదాతలు వ్యవ సాయ పనుల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. పత్తిచేలకు గ్రోమోర్, యూరియా తదితర రసాయన ఎరువులు వేస్తున్నారు.

జూన్‌నెల సాధారణ వర్షపాతం 101 ఎం.ఎం. ఉండగా 117 ఎం.ఎం. వర్షపాతం నమోదు కాగా, జూలై నెలలో సకాలంలో వానలు రాక నిరాశపర్చింది. కాగా మంచాల మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 15352 ఎకరాలు



ఎల్లమ్మతండాలో ఏదిగే దశలో ఉన్న పత్తిచేను

ఉండగా 1500 ఎకరాల దాకా పత్తిగింజలు విత్తారు. మొక్కజొన్న 1000 ఎకరాల దాకా వేశారు. ఇంకా జొన్న 500 ఎకరాలు, కంది 300 ఎకరాలు, ఆముదం 500 ఎక రాల దాకా సాగుచేపట్టారు. ఇంకా సుమారు 500 ఎక రాల్లో కూరగాయలు సాగుచేశారు. ఇంకా మొక్కజొన్న, జొన్న, కంది తదితర మెట్టపంటలు రికార్డు స్థాయిలో



జాపాలలో మొక్కజొన్నపంట

సాగుచేస్తుండడంతో వేసవికి అవసరమయ్యే ఎండు చొప్ప పశుగ్రాసం నిల్వలు స్థానికంగానే లభ్యమయ్యే పరి స్థితి నెలకొంది. ఫలితంగా స్థానికంగా లభ్యమయ్యే పశు గ్రాసంతో పాడి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గే పరి స్థితి ఏర్పడుతుంది.



సమావేశంలో మాట్లాడుతున్న అంజన్ కుమార్ గౌడ్

బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం

● బీజేపీ నాయకుడు అంజన్ కుమార్ గౌడ్

ఆదిభట్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బూత్ స్థాయి నుంచి నిర్మాణం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం బీజేపీ కార్యవర్గ సమావేశం శనివారం కొంగర కలాన్ లోని కల్వకోలు భూపాల్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్ర మంలో బీజేపీ జిల్లా నాయకులు బూడిద రాంరెడ్డి,దోండ రమ ణారెడ్డి,పాండాల లక్ష్మీపతి గౌడ్,అండేకార్ మనోహార్ లాల్,ఉడు తల అశోక్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, కొరె శివకుమార్, వినయ్ పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం'

ఇబ్రహీంపట్నం: విద్యారంగంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి జాతీయ ఉపాధ్యాయ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కంకణ బద్దులు కావాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మా ణిక్‌రెడ్డి అన్నారు. ఎస్‌టీఎఫ్‌ఐ 18వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా శనివారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా పాలకులు విద్యారంగానికి సబంధించి కేటాయింపులు చేయకపోగా కార్పోరేట్‌కు పెద్దపీట వేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

'బోనం తెలంగాణ సంస్కృతికి చిహ్నం'

ఆదిభట్ల: తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీకగా బోనాలు నిలుస్తాయని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయ పోలు గ్రామంలో శనివారం పోచమ్మ బోనాల ఘనంగా జరిగా యి. గ్రామంలో పెద్దఎత్తున బోనాలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. రాయపోలు గ్రామంలో బోనాల ఉత్సవాలలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తెలంగాణ సంస్కృతిలో బోనాలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో అనేక మానసిక వికారాలు దూరం అవుతాయని ఆధునిక జీవన శైలిలో బాగంగా మనిషి యాంత్రిక జీవితానికి అలవాటు పడి అనేక మానసిక సమస్యలకు లోనవు తున్నారని వాటికి విరుగుడు ఆధ్యాత్మిక చింతన మాత్రమేనని అన్నారు. తెలంగాణ సంస్కృతిలో బాగంగా గ్రామ దేవతలకు నిర్వహించే బోనాల పండుగతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావ రణం ఉంటుందని అన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మానస,కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మంకాల దాసు, టీఆర్ఎస్ నాయకులు సతీష్ ముదిరాజ్,కర్నె అరవింద్ తదిత రులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ...

చీడపీడలను నివారించండి

● మండల వ్యవసాయాధికారి జ్యోతిశ్రీ



మంచాల : చీడపీడల నివారణకు సత్వర చర్యలు తీసుకుని పంటల్ని కాపాడుకోవా లని మంచాల మండల వ్యవసాయాధికారి జ్యోతిశ్రీ రైతులకు సూచించారు. వ్యవసా యాధికారి జ్యోతిశ్రీతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ..

ప్ర : ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగులో తీసుకోవా ల్సిన జాగ్రత్తలేంటి?

జ: ఆముదం, వరి, మొక్కజొన్న తదితర పంటలు మొగ్గదశలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పంటలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వీటినుంచి పంటల్ని కాపాడు కోవచ్చు. ముందుగా వేప నూనె పిచికారి చేస్తే చాలావరకు తెగుళ్ల నుంచి పంటల్ని సంరక్షించ వచ్చు.

ప్ర : పంటల్ని ఆశించే తెగుళ్లేమిటి?

జ: ముఖ్యంగా ఆముదం చేలకు లద్దెపురుగు, కాండం తొలుచు పురుగులు ఆశించి తీవ్ర నష్టం కల్గి స్తాయి. వరిలో దాతులోపం, తాటాకు తెగులు వంటివి ఆశిస్తాయి. మొక్కజొన్నలో మొగి పురుగులు పంటకు నష్టం కల్గిస్తాయి.

ప్ర : సస్యరక్షణ చర్యలేంటి?

జ: లద్దెపురుగు, కాండం తొలుచుపురుగు నివార ణకు మోనోక్రొటోఫాస్ లేదా లార్విన్ మందును పిచి కారి చేయాలి. ఇంకా వరిలో జింక్‌లోప నివారణకు చిలెటెట్ జింక్ మందును పిచికారి చేయాలి. తాటాకు తెగులు నివారణకు ప్రొఫనోపాస్ మందును పిచికారి చేయాలి. మొక్కజొన్నలో మొగి పురుగు నివారణకు మొక్కజొన్న వేరువద్ద క్లోరోపైరి పాస్ గుళికలు వేయాలి.

మూడో రోజుకు చేరిన టాటా కార్మికుల ధర్నా

● సంస్థ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విధింపు

● కార్మికులకు ఉత్తర్వు కాపీని అందజేసిన పోలీసులు

● ఉత్కంఠ మధ్య సాగిన నిరసన కార్యక్రమం

ఆదిభట్ల: ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్లలోని టాటా సంస్థలో పనిచేసే ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమం శనివారంతో మూడవ రోజుకు చేరింది. సం స్థకు సంబంధించిన వందలాది మంది కార్మికులు విధు లను బహిష్కరించి టాటా ఏరోస్పేస్ సంస్థ ఎదుట బైఠాయించి మూడు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. కాగా టాటా సంస్థలైన అడ్వాన్స్ సిస్టం టాటా లాకిన్ మాటిన్ టాటా ఏరోస్పేస్ సంస్థలలో పరిసర ప్రాంతా లలో 144 సెక్షన్ విధిస్తూ రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఉత్తర్వులకు సంబంధించిన కాపీని ఆదిభట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిం దరెడ్డి ధర్నా చేస్తున్న వారికి అందజేశారు. ఉత్తర్వులు ఉల్లంఘించిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించా రు. ధర్నా నిర్వహిస్తున్న టాటా ఏరోస్పేస్ ప్రాంతాన్ని ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి సందర్శించారు. 144 సెక్షన్ విధింపుతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం తలెత్తింది. శనివారం సంస్థకు సెలవు దినం అయినప్ప టికిని కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. న్యాయమైన



ధర్నా చేస్తున్న కార్మికులు

హక్కుల కోసం శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై 144 సెక్షన్ ప్రయోగించే దిశగా పోలీ సులు ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు న్యాయ మంటూ కార్మిక సంఘం నాయకులు రాజ్ కుమార్, స దానంద్, అనిల్‌కుమార్, చేతన్ ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. తమ డిమాండ్లను నెరవేర్చేవరకు ఉద్యమం చేస్తూనే ఉంటామని వారు పేర్కొన్నారు. టాటా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల చేత అధికంగా పని చేయిస్తున్న ప్పటికి ఎలాంటి అదనపు జీతం చెల్లించకపోగా అనేక విధాలుగా వేధింపులకు గురిచేస్తున్న యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగుల విషయంలో యాజమాన్యం అసలు పట్టించుకోక పోగా వరసగా నాలుగు రోజుల పాటు సంస్థకు సెలవులు ప్రకటించింది. 144 సెక్షన్ విధింపుతో కొంతవరకు టెన్షన్ వాతావరణం తలెత్తినప్పటికి ఎలాంటి సంఘటనలు జరగక పోవ డంతో ప్రశాంతంగా ముగిసింది.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

● కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిభట్ల: టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రజ లకు చేరేలా చర్యలు తీసుకోవాలని భువనగిరి పార్ల మెంట్ సభ్యులు భూర నర్సయ్యగౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని క్యాంపు ఆఫీస్‌లో శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వారు మాట్లా డుతూ.. వినూత్నమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తీరుతో దేశంలోనే తమ ప్రభుత్వం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ భూర నర్సయ్య గౌడ్

ప్రథమ స్థానం నిల్చిందని చెప్పుకోచ్చారు.ఇంకా ఈకా ర్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బర్ల జగదీశ్వర్ యాదవ్,సతీష్ ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్,ఎంపీటీసీలు లక్ష్మయ్య యాదవ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడం కోసం కార్యకర్తలు శ్రమించాలని భువనగిరి ఎంపీ డాక్టర్ బూరనర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం ఆయన మంచాల మండలం లోయపల్లి వెలుతుండగా గున్‌గల్‌లో యాచారం మండల టీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు అచ్చనమల్లిఖార్జున్, తలారిమల్లేష్ ఆయనను ఘనంగా సన్మానించారు. -యాచారం



కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా రాంరెడ్డి


నియామకపత్రం అందజేస్తున్న ఆచారి

ఆమనగల్లు : కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్‌గా ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు , జిల్లా కమిటీ సభ్యుడు తిప్పిరెడ్డి రాంరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సమాచార,ప్రసారాల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యదర్శి టి.వి.ఆర్ రాజశేఖరం నుంచి ఆయన నియామక ఉత్తర్వులు అందాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిన నియామక ఉత్తర్వులను శనివారం ఆమనగల్లు పట్టణంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డిలు రాంరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి హరిప్రసాద్, ఎంపిపి తల్లోజు లలితవెంకటయ్య, ఎంపిటిసిలు పత్యానాయక్, సుండూరి ఝాన్సీశేఖర్,ఆమనగల్లు మాజీ సర్పంచ్ గోరటియాదయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి గోరటి నర్సింహ్మ,గిరిజన మోర్చ రాష్ట్ర నాయకుడు గోపినాయక్, నాయకులు శ్రీకాంత్‌సింగ్, చెన్నకేశవులు, ఎర్రవోలు శ్రీను, రవిరాథోడ్, రాము, భగవాన్ రెడ్డి, బైకని యాదయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

వ్యర్థంతో.. వినూత్నం

● కాలిన బల్బుతో రెండేళ్ల పాటు విద్యుత్ సరఫరా

● ఎన్ఐఆర్డీ సైంటిస్ట్ నరసింహచారి విన్నూత ఆలోచన


గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న నరసింహచారి (ఫైల్)

కందుకూరు: సాధారణంగా ఇండ్లల్లో ఉన్న విద్యుత్ బల్బులు కాలిన వెంటనే బహిరంగ ప్రదేశాల్లో పడవేసి.. కొత్త బల్బును అమర్చడం సమాజంలో నిత్యం చూస్తున్నాము. కాలిన ఆ బల్బుతో అనేక సమస్యలు ఎదుర్కొం టున్నట్లు, అందులో మిగిలి ఉన్న మెర్క్యూరితో మరో రెండు సంవత్సరాల పాటు విద్యుత్ సరఫరాకు తాను పరికరాన్ని కనుగొన్నట్లు ఎన్ఐఆర్‌డి సైన్‌టిస్టు నరసింహచారి ముందుకు వచ్చారు. తన చిన్న తనం నుండి ఇలాంటి పరికరాలను కనుగొనడానికి కృషి చేస్తు అంతర్ జాతీయ స్థాయిలో అవార్డును అందుకున్నట్లు వివరించారు. నిజామాబాదు జిల్లా నవీన్‌పేట్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన నరసింహచారి విద్యార్థి దశ(1989)లో అప్పట్లో ఇండ్లల్లోని ఫెయిల్ అయిన ట్యూబ్‌లైట్, సి.ఎఫ్.ఎల్ లైట్స్‌ను తిరిగి వెలిగించడానికి ప్రాయోగాన్ని ప్రారంబించారు. దీంతో నేడు ప్రపంచ వ్యాప్తంగా పేటెంట్ హక్కులు కలిగి ఉన్న పరికరాన్ని తయ్యారు చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం చారి ఫార్ములా పేరుతో నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆయన చేసిన ప్రయోగాలు ఆయా జిల్లా ప్రజలకు సేవలందిస్తున్నారు.రంగారెడ్డి జిల్లాలో కూడ ఫెలైన ట్యూబ్‌లైట్స్, సి.ఎఫ్.ఎల్ లైట్స్‌పై ప్రజలకు ప్రయోగాలను వివరించడానికి పూనుకున్నారు. దీంతో కందుకూరు మండలం పరిధిలోని కొత్తగూడ గ్రామ సర్పంచ్ ఆర్ యాదయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సైన్‌టిస్టు నరసింహచారి విద్యుత్ సరఫరా విషయంలో ప్రజలు చూపుతున్న నిర్లక్ష్యాన్ని వివరించగా గ్రామస్తులు ఒక్కసారిగా నివ్వెర పోయారు. ప్రతి విద్యుత్ బల్బు (ట్యూబ్‌లైట్)లో 15నుండి 20మెర్క్యూరిని ఏర్పాటు చేసి బల్బును తయ్యారు చేస్తారన్నారు. కాని బల్బులో 5మెరిక్యూరి ఉన్నప్పుడే బల్బు కాలిపోవడం సర్వసాదరనమన్నారు. అవి కాలిన వెంటనే బహిరంగ ప్రదేశాల్లో పడవేయరాదని గ్రామస్తులకు వివరించారు. దాని వలన భూమిలో ఉన్న నీరు పొల్యూషన్ కావడంతో పాటు ప్రజలకు 29రకాల వ్యాధులు వచ్చే అవకావాలున్నట్లు తెలిపారు. అలాగే 3నుంచి 4 ఎకరాల వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న పంటలు సైతం నాణ్యత లోపిస్తుందన్నారు. దేశంలో పట్టణ ప్రాంతాల్లో కన్న గ్రామాలు అధికంగా ఉన్నట్లు గుర్తించి గ్రామాల్లోని ప్రజలను మరింత చైతన్యం చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. దీనికి గాను తాను తయ్యారు చేసిన పరికరాన్ని ప్రపంచస్థాయిలో 52దేశాలకు చెందిన సైన్‌టిస్టుల్లో తాను పాల్గొని పరికరాన్ని వివరించగా అమెరికా సిమెన్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో అంతర్ జాతీయస్థాయిలో అవార్డును తీసుకున్నట్లు తెలిపారు. తాను తయ్యారు చేసినసాఫ్టువేర్‌ను రెండు సెల్‌ఫోన్‌లలో వేయనున్నట్లు దాంతో విద్యుత్ లైట్లను ఆన్ ఆఫ్ చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇలాంటి పరికరాలను గ్రామ పంచాయితీ ద్వారనే ప్రజలు తీసుకోవడానికి అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

దళితులకు దగా..

● రుణాల పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం
● ఎస్సీ కార్పొరేషన్‌లో మూలుగుతున్న నిధులు
● గత ఏడాది లక్ష్యం రూ.39.81 కోట్లు
● మంజూరైంది రూ. 7.5 కోట్లు
● ఇచ్చిన రుణం రూ. 34 లక్షలే
● ఈ ఏడాది పరిస్థితి అంతంత మాత్రమే

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

అట్టడుగువర్గాల అభ్యున్నతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. ఈ పథకాలపై ప్రభుత్వాలు, అధికారయంత్రాంగం చేస్తున్న ఆర్భాట ప్రచారాలు అంతా ఇంతా కాదు. రుణాలు ఇస్తామంటూ హడావిడిగా ప్రకటనలు చేసి నిరుద్యోగులను తమ చుట్టూ తిప్పుకుంటున్నారే తప్పా వారికి కనీస స్థాయిలో కూడా రుణాలు ఇవ్వడం లేదు. ఇందుకు ఈ గణంకాలే నిదర్శనం. గత రెండేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు లక్ష్యాలు నిర్ణయించినప్పటికీ ఇందులో కనీసం పదిశాతం మందికి కూడా పూర్తిస్థాయిలో లబ్ధిచేకూర్చలేదు. గత ఏడాది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2304 మంది లబ్ధిదారులకు రూ.39.81 కోట్ల రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో సబ్సిడీ కింద రూ.27.89 కోట్లు, బ్యాంకు రుణం కింద రూ.11.92కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఇందులో502 మందికి రూ.7.66 కోట్లు మంజూరు చేసింది. అయితే వీరందరికీ కూడా ఇంత వరకు రుణం ఇవ్వలేదు, కేవలం 18 మందికి రూ. 34లక్షలు మాత్రమే రుణంగా అందచేసింది. ఇంత కంటే దారుణం మరొకటి ఉండదనే చెప్పాలి. ఏడాది గడిచినా రూ. 39కోట్ల రుణాలు ఎమయ్యాయో కూడా తెలియదు. వీటిపై అజమాయిషీ చేయాల్సిన అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. కార్పోరేషన్‌లో ఈ నిధులు మూలుగుతూనే ఉన్నాయి. పేద దళితులు స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడేందుకు అవసరమైన రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అందచేస్తున్న అరకొర నిధులు కూడా అర్హులకు సకాలంలో అందడం లేదనడానికి ఇంత కంటే సాక్ష్యం మరొకటి ఉండదు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం అంటే 2017-18కి సంబంధించి 5751 మందికి రూ. 149 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఇందులో రూ. 130 కోట్లు సబ్సిడీగా రూ. 10 కోట్లు బ్యాంకు రుణంగా అందచేయాలని నిర్ణయించారు. ఇందులో ఇప్పటి వరకు 28 మందికి రూ. 56లక్షలు మంజూరు చేశారు. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరం మొదలై నాలుగు మాసాలు గడిచిపోయాయి. కనీసం ఒకశాతం కూడా లక్ష్యాలు పూర్తి కాలేదు. గత ఏడాదికి సంబంధించిన రుణాలే ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేయకుండానే ఈ ఏడాది భారీ లక్ష్యాలు పెట్టుకున్నారు. ఇందులో సగం మందికి లబ్ధిచేకూర్చినా పేదవర్గాలకు ఎంతో మేలు జరుగుతుంది.

● గరిష్ఠంగా రూ.12.5లక్షల రుణం

ఎస్సీల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. కార్పోరేషన్ ద్వారా ఇచ్చే రుణాలకు భారీగా సబ్సిడీలు కూడా ఉన్నాయి. అయితే ఇవి ఈ వర్గాలకు అక్కరకు రావడం లేదు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కేటగిరీల వారీగా రుణాలు అందచేస్తున్నారు. ఎంపిక చేసిన యూనిట్‌ను బట్టి సబ్సిడీ నిర్ణయిస్తారు. ఒక్కో యూనిట్ ధర కనిష్ఠంగా రూ లక్ష కాగా గరిష్ఠంగా 12.50 లక్షలుగా నిర్ణయించారు. గ్రామ సభలు, వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. లక్ష రూపాయలతో ఏదేని యూనిట్‌ని స్థాపించాలనుకుంటే 80 శాతం సబ్సిడీ ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన 20 శాతాన్ని బ్యాంకు నుంచి రుణంగా అందచేస్తారు. లబ్ధిదారులు ఒక్క పైసా కూడా చేతి నుంచి ఖర్చు చేయాల్సిన పనిలేదు. రూ. 1.01 లక్షల నుంచి రూ. 2 లక్షల పథకం కింద 70 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. మిగిలిన 30 శాతం బ్యాంకు నుంచి రుణం తీసుకోవచ్చు. రూ. 2.01 లక్షల నుంచి రూ.12.50 లక్షలతో యూనిట్ మొదలు పెట్టే వారికి రూ. 60 శాతం సబ్సిడీ ఉంటుంది. సబ్సిడీ మొత్తం రూ. 5 లక్షలకు మించకుండా చూస్తారు. మిగిలింది బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేస్తారు. అట్టడుగు వర్గాలకు, నిరాదరణకు గురైన వారికి ప్రత్యేకంగా కేటాయించారు. ఈ కేటగిరిలో జోగినీలు, ఏళ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్న వ్యవక్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. వీరికిచ్చే ఒక్కో యూనిట్ ధర రూ. లక్ష. ఇందులో 90 శాతం సబ్సిడీపోగా.. రూ. 10 వేలు బ్యాంకు రుణం తీసుకోచ్చు.

భూముల రీ సర్వే షురూ..

● డీజీపీఎస్‌తో భూకొలతలు

● పనులను పర్యవేక్షించిన

జేసీ సుందర్ అబ్నార్, ఆర్డీవో మధుకర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్రం ప్రయోగాత్మకంగా డీజీపీఎస్ ద్వారా చేపట్టిన భూముల రీ సర్వే శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ, ఎర్రకుంటలలో ప్రారంభమైంది. ముందుగా చింతపల్లిగూడలో సర్వే నిర్వహించడానికి అధికారులు సిద్ధమైనప్పటికీ ఇక్కడ 70 శాతం భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసినవి కావడం, పట్టాదారులు అందుబాటులో లేకపోవడంతో సర్వేను తాత్కాలికంగా నిలిపివేశారు. దీని స్థానంలో ఎర్రకుంటలో మొదలు పెట్టారు. భూములు రీ సర్వేకోసం పైలట్ ప్రాజెక్టు కింద ఇబ్రహీంపట్నం మండలంలో రెండు గ్రామాలు, సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామాలను తీసుకున్న విషయం విదితమే. ఉదయం 9 గంటల ప్రాంతంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్, ఆర్డీవో మధుకర్‌రెడ్డి, సర్వే డిపార్టుమెంట్ జేడీ దేవదాసు, తహసీల్దారు కె.వెంకట్‌రెడ్డి ఇబ్రహీంపట్నం తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశమై సర్వే ఎట్లా చేయాలనేది మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 15 వరకు సర్వే పనులు పూర్తి చేసి ఆయా సర్వే నంబర్లలో రైతు వారీగా కమతాల హద్దులను నిర్ణయించి మ్యాపులు తయారు చేయాలని జేసీ ఆదేశించారు. ఈ సర్వేతో రెవెన్యూ పరంగా రికార్డుల ప్రక్షాళన జరుగనుంది. అధునాతన టెక్నాలజీతో డిపరెన్షియల్ గ్లోబల్ పోసెసింగ్ సిస్టం (డీజీపీఎస్) ద్వారా ఈ సర్వే చేపట్టారు. ఇబ్రహీంపట్నంలోని తహసీల్దారు కార్యాలయంలో సర్వే ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన పాయింట్ ఆధారంగా డీజీపీఎస్‌ను అనుసంధానంచేసి గ్రామాల్లో ఈ సర్వేను ప్రారంభించారు. లేటెస్ట్ పహణీలు, ఆర్వోఆర్, 1బీతోపాటు గ్రామాలకు సంబందించి మ్యాపులు తీసుకుని ఈ సర్వే చేస్తున్నారు. జేసీ సుందర్ అబ్నార్, ఆర్డీవో మధుకర్‌రెడ్డి ఇక్కడే ఉండి సర్వేను పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది సర్వే నెంబర్ వారీగా ఒకటవ సర్వే నెంబర్ నుంచి హద్దులు గుర్తిస్తూ ముందుగా ఎంజాయ్‌మెంట్ సర్వే చేస్తున్నారు. ఆ వెంటనే డీజీపీఎస్ సర్వే కొనసాగుతుంది. గతం నుంచి చేతి రాతతో ఉన్న రికార్డుల ఆధారంగానే ఆన్‌లైన్ రికార్డుల్లో పొందపరిచారు. దీంతో భూమలకు సంబంధించి వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. సర్వే నెంబర్ వారీగా పట్టా ఒకరిపేరున ఉంటే పొజిషన్ మరో చోట ఉండడం, అక్కడక్కడ భూములు ఆక్రమణకు గురికావడం ఇతరత్రా సమస్యలకు ఈ సర్వేతో చెక్ పెట్టనున్నారు. ఇప్పుడు చేస్తున్న సర్వే పకడ్బందీగా ఆయా రైతుల సమక్షంలో హద్దులు నిర్ణయిస్తున్నారు. అక్కడే దానికి సంబంధించి రఫ్‌గా స్కెచ్ వేస్తున్నారు. ఉమ్మడిగా ఉన్న భూములను కూడా పోడి చేసి హద్దులు నిర్ణయిస్తున్నారు. అసలు పట్టా రైతు ఎవరు.. వారసులెవరనేది అక్కడే వివరాలు తీసుకుంటున్నారు. ఏవైనా హద్దు వివాదాలున్నా ఈ సర్వేలోనే ఫైనల్ చేసుకోవాల్సి ఉంటుందని జేసీ చెప్పారు. కాగా తుర్కగూడ రెవెన్యూలో 70 సర్వే నెంబర్లు ఉండగా 185 ఎకరాల భూములున్నాయి. అలాగే ఎర్రకుంటలో 29 సర్వే నెంబరల్లలో 138 ఎకరాల భూములపై ఈ సర్వే కొనసాగుతుంది. ముందుగా ఆయా భూములకు సంబంధించి పట్టాదారులు తప్పనిసరిగా పొలాల దగ్గరే ఉండాలని అధికారులు టాంటాం వేయించారు.


సర్వే చేస్తున్న అధికారులు

● డీజీపీఎస్ ఇలా పనిచేస్తుంది..

డీజీపీఎస్ రిమోట్ సెన్సింగ్ పరికరం కాగా శాటిలైట్‌తో అనుసంధానం చేయబడి ఉంటుంది. అక్షాంశ రేఖాంశాలను గుర్తిస్తూ భూమ్మీద జరిగే ప్రతి అంగుళాన్ని రిసీవర్ నుంచి సిగ్నల్స్ అందుకుని కంట్రోలర్‌కు చేరవేస్తుంది. దీన్ని రెండు స్టేషన్లుగా తీసుకుని సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ చేస్తారు. గ్రామంలో మనం గుర్తించిన సర్వే నెంబర్‌లో ప్రతి సెక్షన్‌ను బేస్ చేసుకొని పాయింట్ ఇవ్వబడుతుంది. ఇది ప్రత్యేకంగా పైళ్లను అమర్చడంలో సహకరిస్తుంది. సదరు భూమి యజమానికి ప్రత్యేకమైన ల్యాండ్ మార్కును ఇస్తూ రాబోవు రోజుల్లో డిజిటల్ పాస్ బుక్కుల్లో రికార్డు చేయడానికి ఉపకరిస్తుంది. మ్యాన్‌వల్‌లో ఉన్న ఇబ్బందులు ఇక ముందు తలెత్తకుండా అన్ని ప్రణాళికాబద్ధంగా ఈ సర్వేలో ప్రతి సెక్షన్ వివరాలను ఆన్‌లైన్ రికార్డుల ద్వారా అప్‌డేట్ చేస్తారు. ఎవరైనా భూమి ఆక్రమణకు పాల్పడినా ఒకరి పేరున ఉన్న భూమి వేరొకరి పేరున మ్యూటేషన్ అయినా వెంటనే రైతుకు సమాచారం అందేవిధంగా దీనిని రూపొందించనున్నారు.


సర్వేకు సహకరించాలి..



ఈ సర్వేతో ప్రతి రైతుకు సంబందించి హద్దులు నిర్ణయించడంతోపాటు మ్యాప్‌కూడా తయారుచేసి ఇస్తాం. రైతులు దీనికి సహకరించాలి. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి. పైగా ప్రభుత్వపరంగా సబ్సిడీలు పొందేందుకు సులువుగా ఉంటుంది. ఈ సర్వే ఫైనల్‌గా ఉంటుంది. హద్దుల్లో, విస్తీర్ణంలో ఏవైనా తేడాలున్నా ఫీల్డ్‌లోనే పరిష్కరిస్తాం. ప్రతిదాన్ని కంప్యూటరైజ్ చేస్తాం. భవిష్యత్తులో ఎలాంటి విదావాదాలకు తావుండదు.

సుందర్ అబ్నార్, జేసీ రంగారెడ్డి జిల్లా

ఈ సర్వే బాగుంది..



ఈ సర్వే అందరికీ ఉపయోగమే. హద్దుల్లో ఏమైనా తేడాలుంటే రైతులు కలిసి పరిష్కరించుకోవాలి. కొన్ని చోట్ల పడావా ఉన్న భూములు పక్కనే సాగు చేస్తున్న భూమలు దగ్గర ఇటాంటి హద్దు తగాదా వస్తుంది తప్ప మరేం ఉండదు. ఇట్లాంటివి కూడా సమసిపోతాయి. రికార్డులుకూడా సరైతయ్. ఎవరికి నష్టం ఉండదు..

సామల బాల్‌రెడ్డి, రైతు తుర్కగూడ

ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్జి రామంచంద్ర కుంతియాకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. శనివారం హైద్రాబాద్‌కు మొదటిసారిగా వచ్చిన కుంటియకు శంషాబాద్ విమానాశ్రయంలో జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాను కలప్పి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ క్రిష్ణానాయక్, నాయకులు రేవంత్‌రెడ్డి ,రాఘ వరెడ్డి తదితరులు పాల్గొన్నారు. -కందుకూరు



'కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి'

కందుకూరు: తెలంగాణ రాష్ట్రంలో 2019లో జరుగ బోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ రాష్ట్ర దళిత మోర్చ ప్రదానకార్యదర్శి బోసుపల్లి ప్రతాప్ పిలుపుని చ్చారు. శనివారం మండల కేంద్రంలోని సీతారామ శాస్త్రీ కళ్యాణ మండపంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేవ పథకాల ను ప్రతి పేదవాడికి అందేలా నిరంతరం పని చేయాలని కోరారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కంఖనం కట్టుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మంజూరు చేస్తున్న నిధులను ముఖ్య మంత్రి కేసీఆర్ వాటిని దారి మల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలిపిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎందుకు నిర్వహించడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మాదవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎం అంజయ్య. ఎంపీపీ అశోక్‌గౌడ్, జిల్లా పార్టీ నాయకులు వి.క్రిష్ణయ్య, జవహర్‌నాయక్, కొంతం జంగారెడ్డి, బాల్‌రాజ్, విష్ణు, సురేష్‌చారి, శ్రీనివాస్‌గౌడ్, మంద పాండు, మండల పార్టీ నాయకులు నిమ్మ అంజిరెడ్డి, కె .సుధాకర్‌రెడ్డి, సోమరాజు వెంకటేష్, నర్సింహారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రతాప్

'ఓటర్‌లిస్టు కార్యక్రమాన్ని

సద్వినియోగం చేసుకోవాలి'


ఓటర్ల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్

కందుకూరు: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపు మేరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓటర్‌లిస్టు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్ధార్ పి.క్రిష్ణకుమార్ కోరారు. శనివారం మడంల కేంద్రంలోని 409 పోలింగ్ బూత్‌లో ఓటర్‌లీస్టు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పోలింగ్ బూత్‌ల వారిగా నిర్వహించనున్న కార్యక్రమంలో రెండు చోట్ల పేర్లను నమోదు చేసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్‌వో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో

నిందుతుడి అరెస్ట్

వివరాలు వెల్లడించిన తలకొండపల్లి ఎస్ఐ

ఆమనగల్లు: మానసిక దివ్యాంగురాలిపై అత్యంత పైశాచికంగా అత్యాచారానికి ఒడిగట్టిన తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నిందితుడు మాశిగారి వెంకటయ్యను శనివారం పోలీసులు ఆరెస్ట్ చేశారు. ఆమనగల్లు సర్కిల్ కార్యాలయంలో తలకొండపల్లి ఎస్ఐ సైదబాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితుడిని ప్రవేశపెట్టి కేసు వివరాలను వెల్లడించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన 20 ఏళ్ల మానసిక దివ్యాంగురాలు ఇంట్లో ఒంటరిగా ఉండడం చూసి ఈనెల 10న అదే మండల కేంద్రానికి చెందిన మాశిగారి వెంకటయ్య అత్యచారం చేశాడు. ఈ మేరకు బాధిత యువతి నాన్నమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తలకొండపల్లి మండల కేంద్రంలో నిందుతుడు వెంకటయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ రవీంద్రప్రసాద్ వివరించారు.

తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవి

● పిల్లలను కాపాడేందుకు టీకాలు వేయించాలి ● మండల వైద్యాధికారిణి రాధిక

కందుకూరు: తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవని, వాటి బారిన పడకుండా పిల్లలకు టీకాలను వేయించాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ రాధిక కోరారు. శనివారం మండల కేంద్రంలోని నోబుల్‌స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులుకు తట్టు, రుబెల్లా వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధుల నివారణకు ఉచితంగా వేస్తున్న మందులను ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు వేయించాలని కోరారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి ఈ నెల 17నుంచి గ్రామాల్లో తమ సిబ్బంది, ఆశవర్కులు, అంగన్‌వాడి టీచర్లు, మందులు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బి.కొండల్‌రెడ్డి, మండల వైద్యసిబ్బంది అశోక్, భారతి, ధయాకర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల వైద్యాధికారిణి రాధిక

'ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం'


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డా. అనితారెడ్డి

మహేశ్వరం: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలందరికి కార్పోరేట్ స్తాయిలో ఉచిత వేద్య సేవలందించేందుకు ఐఖాన్ ఆసుపత్రి సహకారంతో ఆర్ట్ పౌండేషన్ అహర్నిషలు కృషి చేస్తుంధని ఆర్ట్ పౌండేషన్ వ్యవస్థాపకురాలు డా. తీగల అనితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఘట్టుపల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించిన అనితారెడ్డి సంబంధిత మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఘట్టుపల్లి గ్రామ సర్పంచ్ రాకేష్‌రెడ్డి ఐఖాన్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టిన కారు

యాచారం: అతివేగంతో అజాగ్రత్తగా కారు నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టి పారిపోయిన నిందితుడిని యాచారం, మంచాల పోలీసులు వెంబడించి పట్టుకున్న ఉదంతం శనివారం మధ్యాహ్నం గున్‌గల్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్‌కు చెందిన సంపత్(35) ఆటో నడుపుకుంటూ కాలం గడుపుతున్నాడు. తన బందువులను ఆటోలో ఎక్కించుకొని మాల్‌వైపు వెళ్లడానికి ఆటలో వచ్చాడు. గున్‌గల్‌లో దాహం తీర్చుకోవడం కోసం ఆటో ఆపాడు. రోడ్డు దాటుతుండగా మాల్‌వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న (టీఎస్ 11 బీ 2563) నెంబర్ గల స్కోడా కారు రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టింది. సంపత్ తలకు, కాళ్లకు, చేతులకు బలమైన గాయాలయ్యాయి. అక్కడే విధుల్లో ఉన్న యాచారం, మంచాల ఎస్సైలు వెంకటయ్య, నాగభూషణం, కోటయ్యలు సిబ్బందిని అప్రమత్తం చేసి కారును వెంబడించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న మంచాల పోలీస్ స్టేషన్ పరిధి ఆగాపల్లిలో విధుల్లో ఉన్న సిబ్బందికి సమాచారమందించారు. నిందితుడిని రెండు ఇన్నోవాల సిబ్బందితో పాటు యాచారం ఎస్సైలు వెంబడించడంతో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి పెద్దతూండ్ల అడవిలో నిందితులు కారు వదిలిపారిపోయారు. ఆ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాదితుడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం పోలీసులు చెప్పారు.

కారు బోల్తా ముగ్గురికి గాయాలు

యాచారం: నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడంతో కారు బోల్తాపడి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. జంగమ్మ(55) కృష్ణవేణి(25) శ్రీనివాస్‌లు మాల్ వైపు నుంచి హైదరాబాద్‌కు కారులో నగరానికి వెలుతున్నారు. యాచారం మండల పరిధి తక్కళ్లపల్లి గేటు సమీపంలో కారు బోల్తా పడింది. దీంతో ఆ ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను పోలీసులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మంచాల: దొంగతనం చేశాడంటూ ఇచ్చిన ఫిర్యాదుతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఆగాపల్లికి చెందిన మానుపాటి లింగస్వామి(30)పై దొంగతనం, మహిళలపై వేదింపులకు పాల్పడ్డాడంటూ అదే గ్రామానికి చెందిన వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం లింగస్వామి ఎలాంటి దొంగతనం చేయలేదని నిర్ధారించుకుని పోలీసులు వదిలేసారు. ఆ తర్వాత గ్రామానికి చెందిన పెద్దమనుషులతో పంచాయతీ ఏర్పాటు చేసి లింగస్వామికి 30 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ పరిణామాలతో మనస్థాపానికి గురైన లింగస్వామి మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించారు. రెండురోజుల చికిత్స తరువాత శనివారం మృతిచెందాడు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి భౌతిక కాయాన్ని గ్రామానికి తీసుకువచ్చారు.

అదృశ్యమైన మహిళ, పిల్లలను బంధువులకు అప్పగింత

షాబాద్: గత నెల 23న నమోదయిన మిస్సింగ్ కేసును షాబాద్ పోలీసులు టెక్నాలజిని ఉపయోగించి చేదించారు. అదృశ్యమైన మహిళ, పిల్లలను బంధువులకు అప్పగించినట్లు షాబాద్ ఎస్ఐ మాసుల రవికుమార్ తెలిపారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామానికి చెందిన దేశమోని సునీత, ఆమె పిల్లలు దీపిక, వేణుగోపాల్ గత నెల 23న సునీత తల్లిగారి ఊరయిన ముద్దెంగూడ నుంచి భర్త మీద కోపంతో తన అత్తగారింటికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిపోయింది. ఆ రోజు నుంచి వారి ఆచూకీ తెలియలేదు. అదృశ్యమైన మహిళ మొబైల్ నంబర్ యొక్క టవర్ లోకేషన్ ఆధారంగా హయాత్‌నగర్ మండలంలోని కుంట్లూరులో ఉన్నట్లు గుర్తించారు. శనివారం తెలవారుజామున షాబాద్ పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకుని వారిని స్థానిక పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి ఆమె భర్త మల్లేష్, అన్న దయాకర్‌లకు అప్పగించిన్నట్లు తెలిపారు. ఈ కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నర్సింహులు, శ్రీరామ్, కవితలను ఎస్ఐ క్యాష్ రివార్డ్‌తో అబినంధించారు.

ఐదుగురి పేకాట రాయుళ్ల అరెస్ట్

రూ.7200 స్వాధీనం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శ నగర్ కాలనీకి చెందిన కొండయ్య నివాసంలో పేకాటాడుతున్న ఐదుగురిని పోలీసులు ఆరెస్ట్ చేశారు. ఇంట్లో మూడు ముక్కల పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం ఎస్ఐ రామలింగారెడ్డి స్థానిక రెండో ఎస్ఐ సురేశ్ యాదవ్, పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో మూడు ముక్కలాడుతున్న పురుషోత్తం, శివకుమార్, కృష్ణయ్య, చంద్రమౌళి, శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకొని వారి నుంచి 7200 రూపాయల నగదు, పేక ముక్కలను సీజ్‌చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామలింగారెడ్డి తెలిపారు.

'ట్రీ గార్డులను ఏర్పాటు చేసి మొక్కలను రక్షించాలి'

కేశంపేట: ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రాన్ని హరితవనంగా మార్చేందుకు హరితహారం కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటిస్తుంది. అయితే మొక్కలకు ట్రీ గార్డులు లేకపోవడంతో అక్కడక్కడ పశువులు, మేకలు మేస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతుంది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గత సంవత్సరం హరితహారంలో దాదాపు 500 మొక్కలను నాటారు. అవి నాటుకొని ఎదుగుతున్నాయి. అయితే ట్రీగార్డులు లేకపోవడంతో అప్పుడప్పుడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలోకి వస్తున్న పశువులు మొక్కలను మేస్తున్నాయి. మొక్కలను సంరక్షించడానికి ట్రీ గార్డులను ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఆశయం వందశాతం నెరవేరుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఆరోగ్యం



పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, షాద్‌నగర్

షాద్‌నగర్‌అర్బన్: చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే నులిపురుగుల నివారణ, పరిశుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ఎస్.శ్రీనివాసులుతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: నులిపురుగులతో ఎలాంటి సమస్యలు వస్తాయి?

జ: నులిపురుగుల ప్రభావంతో పిల్లల్లో చాలా సమస్యలు వస్తాయి. రక్తహీనత, ఆకలి మందగించడం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి.

ప్ర: నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

జ: పిల్లల గోర్లలో మట్టిని చేరకుండా చూసుకోవాలి. గోర్లను చిన్నగా కత్తిరించాలి. పరిశుభ్రమైన నీటిని తాగించాలి. అదేవిధంగా ఆహారంపై మూతలు ఉండేట్లు చూసుకోవాలి. సాధ్యమైనంత వరకు పిల్లలకు వేడివేడి ఆహారాన్ని మాత్రమే అందించాలి.

ప్ర: అల్బెండజోల్ మాత్రలు ఎలా వేసుకోవాలి?

జ: అల్బెండజోల్ మాత్రలు రెండుసంవత్సరాల లోపు వారికి సగం మాత్ర, ఆపై స్థాయి వారికి ఒక మాత్ర వేసుకోవాలి. ఈ మాత్ర వల్ల అనేక లాభాలు కూడా ఉన్నాయి. తల్లిదండ్రులు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పక వేయించాలి.

'దరఖాస్తు చేసుకోవాలి'

కొందుర్గు: దేవాలయాలలో ధర్మకర్తల మండలి ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవాలని కొందుర్గు లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చెర్కుపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయం, వెంకిర్యాల పరిధిలోని సంజీవపురం శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయాల ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు దరఖాస్తులను దేవాదాయ శాఖ ఉప కమిషనర్ హైదరాబాద్ వారికి చేసుకోవాలని సూచించారు.

టీఆర్‌ఎస్వీ కమిటీ ఎన్నిక

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీఆర్‌ఎస్వీ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కళాశాల కమిటీ అధ్యక్షుడిగా దాసరి శివ, ఉపాధ్యక్షుడిగా నరేష్, ప్రధానకార్యదర్శిగా శ్రీశైలం, సభ్యులుగా విజయ్, రమేష్, రాజు, జీవన్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు శరత్‌కృష్ణచారి, అశోక్, చెర్క శివ, శ్రీకాంత్, రాజశేఖర్, పబ్బతి శ్రీను, జాంగాని రవి, మధు, రఘు, బబ్లు, సూరి, రమేష్, రవి పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు



రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన చిరు దుకాణాలు

సిటిజన్ రిపోర్టర్



జగన్, వ్యాపారి

షాద్‌నగర్ రూరల్: పట్టణంలోని మెయిన్‌రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయినా మిగతా పనులు నత్తనడకన సాగుతుండడంతో వాహనచోదకులు, దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. షాద్‌నగర్ రైల్వేస్టేషన్ ముందు నుంచి ముఖ్య కూడలి వరకు సీసీ రోడ్డు నిర్మించారు. అయితే మధ్యలో సెంటర్ లైటింగ్ విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం డివైడర్ నిర్మించలేదు. స్తంభాల ఏర్పాటు కోసం నిర్మిస్తున్న దిమ్మెల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. దీంతో రోడ్డు మధ్యలో చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్య కూడలి నుంచి పోలీస్‌స్టేషన్ ముందు వరకు రోడ్డు మధ్యలో చిరు వ్యాపారాలు ఉన్నాయి. ఒకవైపు దుకాణాల ముందు పార్కింగ్, మరోవైపు చిరువ్యాపారుల వద్ద కొనుగోలు చేసేందుకు వచ్చే వారు కూడా వాహనాలను పార్కింగ్ చేయడంతో ఇబ్బందిగా మారుతుంది. అయినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. సీసీ రోడ్డు నిర్మాణం జరిగితే రోడ్డు వెడల్పు అవుతుందని, ట్రాఫిక్ సమస్య కూడా పరిష్కారం అవుతుందని ఆశిచాం. కానీ అదే పరిస్థితి నెలకొంది. చిరు వ్యాపారులను వినాయక గంజ్‌లోకి మార్చితే అనుకూలంగా ఉంటుంది. ముఖ్య కూడలిలో సీసీ రోడ్డు చివరన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. మట్టి కూరుకుపోయి గోతి ఏర్పడుతుంది. అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలి.

'సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించాలి'

కొందుర్గు: భారతీయ సంస్కృతి, ంప్రదాయాలను ప్రతి ఒక్కరు పరిరక్షించాలని హైదరాబాద్ ఆర్యసమాజ్ ప్రతినిధి సభ ప్రధాన్ ఠాకూర్ లక్ష్మణ్ సింగ్‌జీ కోరారు. జిల్లేడ్-చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవన్‌లో శ్రావణవేద ప్రచార తత్సంగం వారి ఆధ్వర్యంలో రెండవ రోజు శనివారం వర్శేష్టి యజ్ఞాన్ని నిర్వహించారు. అలాగే చతుర్వేద పారాయణం, శ్రావణ ఉపకర్మ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌సింగ్‌జీ మాట్లాడుతూ యజ్ఞాలు నిర్వహించడం వల్ల వాతావరణంలో సమతుల్యత ఏర్పడుతుందని తద్వారా సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని అన్నారు. మూడురోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో చివరిరోజైన ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్యసమాజ్ ప్రతినిధి సభ ఉపప్రధాన్ హరికిషన్ వేద అలంకార్, శ్రీనివాస్, జయశంకర్, చౌదరిగూడ ఆర్యసమాజ్ గౌరవ అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు, ఆర్యసమాజం ప్రధాన్ లక్ష్మీనారాయణ, ఉపప్రధాన్ నాగరాజు, నర్సింగ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వర్శేష్టి యజ్ఞాన్ని నిర్వహిస్తున్న భక్తులు

అథ్లెటిక్స్ సాంకేతిక నిపుణుడిగా స్వాములు



పుల్లెల గోపిచంద్‌తో స్వాములు

కొత్తూర్: 4వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సాంకేతిక నిపుణుడిగా నందిగామ మండల పరిధిలోని మేకగూడ ఉన్నత పాఠశాల పీఈటీగా పనిచేస్తున్న ఎస్.స్వాములు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు మురళీధర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12, 13తేదీలలో హైద్రాబాద్ గచ్చిబౌలీ లోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ ప్రధాన స్టేడియంలో జరుగుతున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ పోటీలకు స్వాములు సాంకేతిక నిపుణుడిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గచ్చిబౌలీ స్టేడియంలో ఆయనను పుల్లెల గోపిచంద్ అభినందించారు. స్వాములు ఎంపిక పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

జేపీ దర్గాలో చిల్లరదొంగల బెడద



హోంమంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దర్గావాసులు (ఫైల్)

కొత్తూర్: ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో గల జేపీ దర్గాలో చిల్లర దొంగల బెడద అధికమైంది. దర్గాకు ప్రతి ఆది, గురువారాల్లో వేలాది మంది భక్తులు వస్తుంటారు. భక్తులు మొక్కులు తీర్చుకునే సమయంలో చిల్లర దొంగలు భక్తుల్లో కలిసిపోయి జేబుల్లో నుంచి నగదుతో పాటు సెలఫోన్లను అపహరించుకపోతున్నారు. ముఖ్యంగా నియాజ్ చేసే భక్తులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న సమయంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇటీవల దర్గాను సందర్శనకు వచ్చిన హోంమంత్రికి దర్గాలో ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు వినతిపత్రాన్ని అందజేశారు.

ఏఐవైఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నందిగామ: ఏఐవైఎఫ్ నందిగామ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఏఐటీయూసీ నందిగామ మండల అధ్యక్షుడు తెలిపారు. అధ్యక్షుడిగా పబ్బె శేఖర్, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, సహాయకార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, శ్రీశైలం, శివ, కోశాధికారిగా గణేష్, కార్యవర్గసభ్యులుగా శివకుమార్, మల్లేష్, మహేష్, నర్సింహ్మా, రాజులను ఎన్నికచేసినట్లు తెలిపారు. అనంతరం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 17న జిల్లా కలెక్టర్‌రేట్ ముందు నిర్వహించే ధర్నా కరపత్రాలను విడుదల చేశారు.

సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం నెంబర్‌వన్

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కేశంపేట: సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్‌గా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎ 13 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం, రాజీవ్ విద్యామిషన్ పథకంలో 13 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు గదులను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడ్డ కొత్తలో నిరంతర విద్యుత్ అందించేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు చేసి సఫలీకృతులయ్యారని వివరించారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు గత ప్రభుత్వాల కంటే మెరుగైన పింఛన్లను అందిస్తుందని తెలిపారు. టీఆర్ఎస్ మేనిఫెస్టోలో లేని కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌లకు విరివిగా నిధులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్‌నాయక్, ఎంపీపీ వర్కాల లక్ష్మమ్మ, జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, రాంబల్ నాయక్, జగదీశ్వర్‌గౌడ్, వేణుగోపాలచారి, చంద్రయ్య, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, శ్రీను, ఇంచార్జి ఎంఈవో మనోహర్, నారాయణరెడ్డి, యాదగిరిరావు, వెంకటయ్య యాదవ్, జమాల్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

కొత్తూర్: నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద శనివారం అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. గత పదిహేను రోజులుగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సాంకేతిక లోపానికి గురై విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని గ్రామస్థులు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోయింది. సాంకేతిక లోపానికి గురైన ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గ్రామస్థులు భయాందోళనకు గురై లైన్‌మెన్‌కు సమాచారం అందించారు. లైన్‌మెన్ అక్కడకు చేరుకుని సాంకేతిక లోపాన్ని సరిచేసి చేశారు. దాదాపు గంట పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు వెంటనే స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఘనంగా జన్మాష్టమి వేడుకలు

కొందుర్గు: న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జాన్మాష్టమి గురించి ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. మధ్యాహ్నం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీ.కే. శ్రీనివాస్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాత యంసాని రమా నర్సింహులు ఆర్థిక సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, యంసాని శ్రీనివాస్, పెద్ది రాంమోహన్, బెజుగం రమేష్, ఉప్పల రజిత, అనంతలక్ష్మీ, అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రచారి, వాణి, రాణి, రాంమోహన్, విజయ్, త్రినాథ్, పాల్గొన్నారు. **- షాద్‌నగర్ అర్బన్**



నేడు అంతర్జాతీయ

వామహస్తీయుల దినోత్సవం



నిత్య జీవితంలో ఎడమ చేతి వాటం గల వారిని మనం చాలా మందిని చూస్తుంటాం. కుడిచేతి వాటం కలిగిన వారితో పోల్చితే కాస్త తక్కువ సంఖ్యలో కనిపించే వీరికి సమాజంలో ఓ ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. మన దేశానికి చెందిన ప్రముఖ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, శిఖర్ ధావన్, యువరాజ్ సింగ్, సురేష్ రైనా , బాలీవుడ్ సినీ దిగ్గజం అమితాబ్ బచ్చన్, తెలుగు హీరో వెంకటేష్ వంటి చాలా మంది ప్రముఖులు ఎడమచేతివాటం గల వారే. అన్ని విషయాల్లో ఒకేలా ఉన్నప్పటికీ ఎడమచేతి వాటం కలిగిన వారికి కొన్ని ప్రయోజనాలు, మరి కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. అందుకే ఎడమచేతి వాటం కలిగిన వారి ప్రాముఖ్యత, నిత్య జీవితంలో వారి జీవన శైలిని అందరికీ తెలిపే ఉద్దేశ్యంతో ఏటా ఆగస్ట్ 13వ తేదీన లెఫ్ట్ హ్యాండర్స్ డేగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- యాచారం, వికారాబాద్ ఫీచర్స్

● చాలా మంది ప్రముఖులు ఎడమ చేతివాటం వారే

● ప్రముఖ క్రీడాకారులందరూ వీరే.. ● లెఫ్ట్‌హ్యాండర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం..

:

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్...అన్నాడో వెనకటికి ఓ కవి. ఆ పాటలోని భావాన్ని నిజం చేస్తూ కుడిచేతికి బదులుగా ఎడమ చేతిని ఉపయోగిస్తూ ముందుకు సాగుతున్నారు చాలా మంది. చిన్నతనం నుంచే ఎడమ చేతితో రాస్తూ అందరిని ఆశ్చర్య పరుస్తున్నారు. చిన్న తనం నుంచే కుడి చేతికంటే ఎడమ చేతితో రాస్తూ పనులు వేగంగా చేసుకోవడానికి అలవాటు పడ్డారు. కుడి చేతిని వాడాలనే విధానాన్ని అధిగమించి సత్తాను చాటుకుంటూ తమ ప్రత్యేకతను ప్రదర్శిస్తున్నారు. కేవలం రాయడమే కాదు. ఆడడం, తమ పనులన్నీ ఎడమ చేతితోనే చేయగలుగుతున్నారు. వారి మెదడు పని తీరు ప్రభావం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈనెల 13న ఆదివారం అంతర్జాతీయ (ఎడమచేతి) వామ హస్తీయుల దినోత్సవం సందర్భంగా ఈ కథనం.....

ఎలా వచ్చిందంటే...

ప్రపంచ జనాభాలో 10శాతం ఉన్న వామ హస్తీయులకు అవగాహన కల్పించి వారి సంక్షేమం అవసరాలను సమాజానికి తెలియచేసేందుకు అమెరికాలోని టొపెకా నగరంలో 1976లో ఆగస్టు 13న అంతర్జాతీయ వామ హస్తీయుల దినోత్సవాన్ని నిర్వహించారు.

1990లో లండన్‌లో వామ హస్తీయుల క్లబ్ ఏర్పాటైంది

1992లో ఆగస్టు 13న భారతదేశంలో మొట్టమొదటి సారిగా పూణే కేంద్రంగా ఎడమ చేతివాటం భారతీయుల సంఘం ఏర్పాటు చేశారు. ఇక అప్పటి నుంచి ప్రతి ఏడాది అంతర్జాతీయ వామ హస్తీయు దినోత్సవాన్ని నిర్వహించడమే కాకుండా వీరిపై రకరకాల పరిశోధనలు జరుపుతున్నారు. దేశంలో మగ వాళ్లలోనే ఎడమచేతి వాటంగాళ్లు అధికంగా ఉన్నారు. మగవాళ్లలో నూటికి 12శాతం మంది ఉంటే ఆడవాళ్లలో నూటికి 10శాతం మంది ఎడమ చేతి వాటం గల వారు ఉన్నారు. జన్యు సంబంధ లక్షణాలతో ఎక్కువ మంది ఈ రకంగా మారుతున్నారు. కొంత మంది చిన్ననాటి నుంచి సాధన చేయడంతోనే అన్ని పనులు చేయగలుగుతున్నారు. ఎడమ చేతితో పనులు చేసే వారు మన సమాజంలో అరుదుగా ఉంటారు. ఎడమ చేతివాటం గల వ్యక్తులు అధిక శాతం మంది ప్రపంచస్థాయిలో గొప్ప వాళ్లుగా మారారని. వీరిలో సృజనాత్మకత, వికాసం ఎక్కువగా ఉంటుందని చరిత్ర చెబుతుంది.

ఎడమ చేతి వాటం గల వారు

1.భారత జాతి పిత మహాత్మాగాంధీ ఎడమ చేతితోనే తన పనులు చేసుకునేవారు. అందుకే ఆయన ప్రపంచంలో గుర్తింపు పొందారని ప్రతీతి.

2. ఇప్పటి వరకు అమెరికా అధ్యక్షులుగా పని చేసిన వారిలో ఎడమ చేతివాటం కలవారే అధికం. రోనాల్డ్ రీగన్, బిల్‌క్లింటన్, బరాక్‌ఓబామాలు ఎడమ చేతితోనే పనులు చేసేవారు.

3.ఇంగ్లాండ్‌కు చెందిన వారిలో విన్‌స్టన్‌చర్చిల్, అలేగ్జాండర్, జూలియస్‌సీజర్, నెపోలియన్, క్విన్‌విక్టోరియా, కింగ్‌జార్జి, ప్రిన్స్ చార్లెస్, ప్రిన్స్‌విలియమ్స్, హెన్రీఫోర్ట్, హెలెన్‌కిలర్, హెచ్‌జీవేల్స్, చిత్రకారుడు మెకెలాంజెలో ప్రముఖశాస్త్రవేత్తఐజాక్ ఐన్‌స్టీన్ కూడా ఎడమ చేతి వాటంగాళ్లే.

4.మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ , పారిశ్రామిక వేత్త రతన్‌టాటా, ప్రముఖ సంగీత విద్వాంసుడు హరిప్రసాద్‌చౌరసియా కూడా ఎడమ చేతి వాటంగాళ్లే.

5. కుడి చేతివాటం కలిగిన వారి మెదడు ఎడమవైపు నుండి ఆదేశాలను జారీ చేస్తుంది. కానీ లెఫ్ట్ హ్యాండర్స్‌లో మాత్రం మెదడు కుడివైపు నుండి ఆదేశాలు జారీ చేస్తుంది.

6.ప్రముఖ సూపర్‌స్టార్ అమితాబ్‌బచన్ ఆయన కుమారుడు హీరో అభిషేక్‌బచన్‌తో పాటు భారత దేశ క్రికెటర్లు సచిన్‌టెండూల్కర్, యువరాజ్‌సింగ్, గౌతంగంభీర్, జహీర్‌ఖాన్, సౌరవ్‌గంగూలీ, టెన్నిస్‌చాంపియన్ షిప్ మార్టినానవ్రతిలోవ, మోనికాసెరేన్ ఇంకా ఎందరో ప్రముఖులు ఎడమ చేతివాటంగాళ్లే ఉన్నారు.





ఎడమచేతివాటం కలిగిన నంచర్ల గురుకుల పాఠశాల విద్యార్థిని అఖిల, విద్యార్థి యూనుస్

వస్తువులన్నీ రైట్‌హ్యాండర్స్‌దృష్టిలోనే తయారు చేయడం వల్ల ఇబ్బందులు..



నిత్య జీవితంలో మనం ఉపయోగించే కంప్యూటర్, మౌస్, కీ బోర్డు, టేబుళ్లు, తలుపులు వంటి వాటివన్నీ కుడి చేతివాటం కలిగిన వారిని దృష్టిలో ఉంచుకొని తయారు చేసినవే. కాబట్టి వీటి వినియోగంలో లెఫ్ట్ హ్యాండర్స్‌కు ఇబ్బందులు తలెత్తుతాయి. అందువల్ల వస్తువుల తయారీలో ఎడమచేతివాటం కలిగిన వారిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఎడమ చేతివాటం కలిగిన వారు కూడా మిగతా వారితో సమానంగా సుఖవంతమైన జీవనం గడిపేలా పరిస్థితులు కల్పించాలి.

-ఎన్.లక్ష్మణ్, ఉపాధ్యాయుడు, లింగంపల్లి ఉన్నత పాఠశాల

ఎడమ చేతితోనే రాయాలనిపించి రాస్తున్నా



ఎడమ చేతితో రాయాలని నాకు చిన్నప్పటి నుంచి అనిపించి రాస్తున్నా. మొదట నా మిత్రులు వద్దని వారించినా వినకుండా రాయడం మానలేదు. నన్ను చూసి కొందరు ఎడమ చేతితో రాయడం కోసం యత్నించి విఫలమయ్యారు. ఇలా రాయడంతోనే నాలో ఆత్మస్థైర్యం సానుకూల దృక్పథం ఎక్కువ. ప్రతి విషయంలో ఎందుకు ఎలా ఏమిటా విషయం అనే ఆలోచన కలుగుతుంది.

బి.మధుసూదన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు

ఎడమ చేతితోనే వేగంగా, గుండ్రంగా రాస్తా



నాకు చిన్నప్పటి నుంచే చాలా వేగంగా గుండ్రంగారాయడం అలవాటైంది. కుడిచేత్తో అస్సలు రాయను. గురి చూసి కొట్టడం కూడా అలవాటైంది. ఎడమ చేతితో రాయడమంటే దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నా.

కె.చంద్రకుమార్, యాచారం సర్కిల్‌ఇన్‌స్పెక్టర్

చిన్నప్పటి నుంచి అన్ని రకాల పనులు ఎడమ చేతితోనే చేసుకుంటా



నేను చిన్నప్పటి నుంచి అన్ని రకాల పనులు ఎడమ చేతితోనే చేసుకుంటా. ఎడమ చేతితో రాయడంతో తరగతిలో మంచి మార్కులు వచ్చినవి. ఎడమ చేతితో రాయడంలో ఉంది మజా. టీచర్లు కూడా నన్ను ప్రోత్సహించేవారు. ఆ చేతితోనే బాగా రాణిస్తాను. ఎడమ చేతితో రాస్తేనే తృప్తిగా ఉంటుంది.

చిందం రవీందర్, పోలీస్ కానిస్టేబుల్

పత్తిపైనే గంపెడాశలు

వర్షాలు కురుస్తేనే మనుగడ అంటున్నరైతులు..

చేవెళ్ల రూరల్: పత్తి పంటపై రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చేవెళ్ల డివిజన్‌లో అత్యధికంగా ఈ యేడు పత్తి సాగు చేశారు. పత్తి రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే భావనతో పంట సాగు తగ్గించడానికి ప్రభుత్వం గతేడాది ప్రచారం నిర్వహించింది. పప్పు ధాన్యాలు సాగు చేసుకోవాలని ఊరురా అధికారులతో సదస్సులు నిర్వహించి సఫలీకృతం అయింది. అయితే పప్పు దినుసులు సాగు చేసిన రైతులకు ఆశించిన దిగుబడి రాకపోగా వచ్చిన కాసింత పంటకు ప్రభుత్వం కనీస గిట్టుబాటు ధర లేక రైతు చతికిలపడ్డాడు. ప్రభుత్వం చెప్పిన వినకుండా పత్తిసాగు చేసిన రైతులకు దిగుబడితో పాటు ధర కూడా కలిసిరావడంతో ఆనందం వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులు సర్కారు మాటలు నమ్మి మోసపోయామని గ్రహించారు. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో అత్యధిక శాతం పత్తి సాగు చేయడానికి రైతులు మొగ్గుచూపారు. చేవెళ్ల డివిజన్‌లోని చేవెళ్ల 6 వేల 112 హెక్టార్లు, శంకర్‌పల్లిలో 3వేల 942 హెక్టార్లు, మొయినాబాద్‌లో 716 హెక్టార్లు, షాబాద్‌లో 9 వేల 8వందల హెక్టార్ల చొప్పున పత్తి పంటను రైతులు సాగుచేశారని ఏడిఏ దేవ్‌కుమార్ పేర్కొన్నారు.

జూన్ మొదటి వారంలో వర్షాలు సమృద్ధిగా కురువడంతో విత్తుకున్న గింజలు మొలకెత్తాయి. ఏటా మొదట్లో మురిపించి ఆ తరువాత ముఖం చాటేసే వర్షాలు ఈ ఏడాది విత్తనాలు మొలకెత్తే సమయం నుంచి కురిసింది. దీంతో విత్తనాలు విత్తుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పంటకు రెండు దఫాలుగా ఎరువులు వేశారు. ప్రస్తుతం పొలాల్లో పంట నిండుగా కళకళలాడుతుంది. పంట ఆశించిన స్థాయిలో ఉండడం ఇప్పటి వరకు ఎలాంటి తెగుళ్ల ఆశించకపోవడం తో రైతులకు పత్తిపై ఆశలు పెరుగుతున్నాయి. కానీ మరో పక్క నెల పాటు వర్షాలు లేకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుతం పత్తి పంట పూత దశకు చేరుకుందని దీంతో పంటకు నీరందకపోతే పరిస్థితి ఏంటి అని రైతులు మదనపడుతున్నారు. సాగునీటి సౌకర్యం ఉన్నవారు అక్కడక్కడ నీరందిస్తుండగా, సాగు నీటీ సౌకర్యం లేని వారు భారీ వర్షాలు కురిస్తే చాలు పంట పండుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వర్షాల కోసం ఎదురుచూస్తున్నాం:



పచ్చని పంటను చూస్తే చాలా ఆనందంగా ఉంది. విత్తనం మొలకెత్తిన నాటి నుంచి ఇప్పటి వరకు వర్షాలు ఆదుకున్నాయి. నెల రోజులుగా వర్షాల జాడలేకపోవడంతో పంటలు డీలా పడ్డాయి. వర్షం కురిస్తే పంటలు ప్రాణం పోసుకుంటాయి. పంట సాగు కోసం రైతులు అప్పులు చేశారు. రైతులు పెట్టుకున్న ఆశలపై వరుణదేవుడు కరుణిస్తే సాధ్యం అవుతుంది.

నక్క బుచ్చిరెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్. గుండాల

వర్షం కురుస్తేనే పంటలకు ప్రాణం :




వర్షం కురుస్తేనే పంటలు బ్రతుకుతాయి. రైతు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేశారు. పంటలు బాగానే ఉన్నప్పటికి మొక్కజొన్న దాదాపుగా వర్షం లేక ఎండుముఖం పట్టింది. వర్షాలు కురుపించి పంటలు కాపాడాలని వరుణదేవున్ని కోరుకుంటున్నాం. ఇప్పటికే గ్రామస్థులందరూ వర్షాల కోసం హనుమాన్ దేవాలయంలో జలాభిషేకం నిర్వహించారు.

సిహెచ్. వెంకటేశ్, రైతు మల్కాపూర్

మరణించినా.. జీవించు

వికారాబాద్ ఫీచర్స్: వికారాబాద్ జిల్లా దోమ గ్రామానికి చెందిన పద్మారాణి అనే గృహిణి 2015, ఆగస్ట్ 28న తన కుమారుడితో కలిసి మోటారుబైక్‌పై హైద్రాబాద్‌కు బయలుదేరింది. దురదృష్టవశాత్తు పరిగి-కొడంగల్ ప్రధాన రహదారిపై గల వంతెనపై గుంతలో పడి బైక్ ఎగరడంతో వెనుక సీట్లో కూర్చున్న ఆమె పట్టు తప్పి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం పద్మారాణి బ్రెయిన్‌డెడ్ చెందినట్లుగా వైద్యులు ధృవీకరించారు. ఆమె మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయినప్పటికీ, తను మరణించినా ఇతరులకు ప్రాణదానం చేసే వీలుందని భావించిన కుటుంబ సభ్యులు అమె అవయవాలను జీవన్‌దాన్ ట్రస్ట్‌కు ఇవ్వడానికి అంగీకారపత్రం రాసిచ్చారు. దీంతో ఆమె అవయవాలను సేకరించిన వైద్య నిపుణులు వాటి అవసరం ఉన్న 8 మంది అభాగ్యులకు అమర్చి వారికి పునర్జన్మనిచ్చారు. ఆ రకంగా పద్మారాణి మరణించినా ఆమె అవయవాలు మాత్రం ఇతరుల శరీరాల్లో సజీవంగా పని చేస్తున్నాయి. అవయవదానం వల్ల కలిగే ప్రయోజనాలను తెలపడానికి ఇదొక చిన్న ఉదాహరణ. మనం మరణించినా మన కళ్లు ఈ లోకాన్ని చూస్తూనే ఉంటాయి. మన శ్వాస ఆగిపోయినా మన గుండె ఇంకొకరి శరీరంలో లబ్‌డబ్ అని కొట్టుకుంటూనే ఉంటుంది. మనం ఏ లోకంలో ఉన్నా మన మూత్రపిండాలు ఇతరుల రక్తాన్ని శుద్ధి చేస్తూనే ఉంటాయి. కేవలం అవయవదానం వల్ల మాత్రమే మనం మరణించినా, మన శరీర అవయవాలు ఇతరుల శరీరాల్లో సజీవంగా ఉండే వీలు కలుగుతోంది. మృత్యువును జయించిన వారంతా దైవాలైతే.... ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో అవయవాలు దానం చేసి మరొకరికి పునర్జన్మ ప్రసాదిస్తున్న వారు కూడా దేవుళ్లుగానే పరిగణింపబడతారు. నేడు జాతీయ అవయవదాన దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.....



ఒక్కరితో ఎంతోమందికి పునర్జన్మ...

అవయవదానం 2 రకాలు...

అభాగ్యులకు వరం.. జీవన్‌దాన్ కార్యక్రమం

అవయవదానంపై ప్రజల్లో కరువైన అవగాహన

నేడు జాతీయ అవయవ దాన దినోత్సవం

ఒక్కరితో ఎందరికో పునర్జన్మ..

అవయవదానం 2 రకాలు. ఒకటి జీవించి ఉండగా చేసేది, రెండవది మరణించిన తర్వాత చేసేది. మనిషి జీవించి ఉండగా రక్తదానంతో పాటు కిడ్నీ (రెండింటిలో ఒకటి), కాలేయం(మూడింట ఒక వంతు) మాత్రమే దానం చేసే వీలుంటుంది. రక్తదానం ఎవరైనా చేయవచ్చు కానీ కిడ్నీ, కాలేయదానంపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రక్త సంబంధీకుల నుంచి మినహా ఇతరుల నుంచి వీటిని సేకరించడానికి వీలు లేదు. అదే బ్రెయిన్‌డెడ్ అయినట్లుగా నిర్ధారించిన వ్యక్తి నుంచి గుండెతో పాటు 2 జతల కవాటాలు, కిడ్నీలు, నేత్రాలు, చర్మం, ఎముకలు, కండరాలు, ఎముకల్లోని మజ్జ, కాలేయం, ఊపిరితిత్తులు, క్లోమం లాంటివన్నీ కూడా సేకరించవచ్చు. ఈ విధంగా బ్రెయిన్ డెడ్ అయిన ఒక్క వ్యక్తి 10 మంది వరకు ప్రాణదానం చేసే వీలుంది. అవయవదానానికి వయసుతో సంబంధం లేదు. ఏ వయసువారైనా చేయవచ్చు.

బ్రెయిన్ డెడ్ నిర్ధారణ ఇలా..

రోడ్డు ప్రమాదాల ద్వారా గానీ, చికిత్స సాధ్యం కాని వ్యాధుల వల్ల గానీ కోమాలోకి చేరుకొని తిరిగి స్పృహలోకి వచ్చే వీలులేని బాధితుడిని వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారిస్తారు. ఇలాంటి వారిలో మెదడు నుంచి ఇతర అవయవాలకు ఎలాంటి సంకేతాలు అందవు. వైద్యులు దీనిని గుర్తించి వెంటిలేటర్ సాయంతో ఆక్సీజన్‌ను ఎక్కువ ఒత్తిడితో శరీరంలోకి పంపిస్తారు. తద్వారా ఆ వ్యక్తి మరణించినా అతడి అవయవాలు మాత్రం కొన్ని గంటల పాటు పని చేస్తూనే ఉంటాయి. వీటిని సాధ్యమైనంత త్వరగా సేకరించి బ్లడ్ గ్రూప్, తదితర అంశాలు పోలిన వారికి అమర్చుతారు.

ఎన్ని గంటల్లో అమర్చాలంటే..

అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం 1994లో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం అవయవాల అమ్మకం నిషేధం. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి మాత్రం కుటుంబ సభ్యుల అంగీకార పత్రాలతో అవయవాలను సేకరించవచ్చు. సేకరించిన వాటిలో కాలేయాన్ని 10-12 గంటల లోపు, మూత్రపిండాలను 24 గంటలలోపు, గుండెను 4 గంటలలోపు, కళ్లను 6-8 గంటల లోపు అమర్చాలి.

అవయవదానంపై అవగాహన అవసరం..

మన దేశంలో గుండె,, ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు తదితర అవయవాలు లభించక ప్రతి రోజూ ఎంతో మంది మరణిస్తున్నారు. అలాంటి వారికి బ్రెయిన్‌డెడ్ అయిన వారి అవయవాలు అమరిస్తే బతికే వీలుంటుంది. అయితే అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడంతో ఎవరూ ముందుకు రావడం లేదు. ముఖ్యంగా ఈ విషయంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. అమెరికా, స్పెయిన్, బ్రెజిల్ వంటి కొన్ని దేశాల్లో ప్రజలు అవయవదానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తారు. మన దేశంలో ప్రజల్లో ఈ విషయంలో అవగాహన ఇంకా ప్రారంభ స్థాయిలోనే ఉంది. దీనిపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

అభాగ్యుల కోసం జీవన్‌దాన్..



ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ అవయవదాతల కోసం ఎదురు చూసే దాతల కోసం 2008లో ప్రభుత్వం జీవన్‌దాన్ పేరుతో ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 1994లో రూపొందిన ఏపీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చట్టం, జీవో నంబరు 184 ప్రకారం ఇది ప్రారంభమైంది. బ్రెయిన్‌డెడ్ చెందిన వారి అవయవాలను సేకరించడం, వాటిని అవసరమైన వారికి అమర్చడమే జీవన్‌దాన్ పని. ప్రజలకు సౌలభ్యంగా ఉండేందుకై ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేకంగా జీవన్‌దాన్ వెబ్‌సైట్‌ను సైతం ఏర్పాటు చేసింది. అవయవాలను ఇవ్వాలనుకునే వారు, కావాల్సిన వారు ఈ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే వీలు కల్పించారు.

జీవన్‌దాన్ నెట్‌వర్క్‌లో ఉన్న ఆస్పత్రులు

అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు చేయాలంటే ముందస్తుగా ఆయా ఆస్పత్రులు, వైద్య నిపుణులు తమ పేర్లను జీవన్‌దాన్ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ కాని ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి చట్టరీత్యా నేరం. మన రాష్ట్రంలో హైద్రాబాద్‌లోని నిమ్స్, గ్లోబల్, కేర్, అపోలో, కిమ్స్, యశోధా, స్టార్, గాంధీ, ఉస్మానియా, కామినేని, డెక్కన్ ఆస్పత్రులు జీవన్‌దాన్‌లో రిజిస్ట్రేషన్ కలిగి ఉన్నాయి.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన



అవయవాలను దానం చేయడమంటే ఇంకొకరికి జీవనం దానం చేయడమే. ఈ విషయంలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల అవయవదానానికి ముందుకు రావడం లేదు. దీని వల్ల మరణించిన వారి అవయవాలు ఇతరులకు ప్రాణం పోసే వీలుంది. అందుకే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఈ విషయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. ఈ ప్రచార కార్యక్రమాలతో జిల్లాలో ఇప్పటి వరకు 1970 మంది తాము మరణించాక అవయవదానం చేస్తామని ఒప్పంద పత్రాలు రాసిచ్చారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లో ఈ విషయంపై అవగాహన పెరుగుతోంది. అందువల్ల రాబోయే కాలంలో అవయవదానికి ముందుకు వచ్చే వారి సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉంది.

-సాయి చౌదరి, రెడ్ క్రాస్ కార్యదర్శి

సేవలోనే ఆనందం



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న మహిళలు



కృత్రిమ కాలుతో శ్రావణి

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు
- బాలికకు కృత్రిమ కాలు ఏర్పాటు
- శుద్ధజల ప్లాంటు ఏర్పాటు
- రెండేళ్లుగా గ్రామానికి మంచినీటి సరఫరా



కేశంపేటలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహం

కేశంపేట: బతికి ఉన్న తల్లిదండ్రులనే సరిగ్గా పట్టించుకోని నేటి ఆధునిక యుగంలో చనిపోయిన తల్లిదండ్రుల పేరుమీద ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆనందం వెతుక్కుంటున్నాడు ఆ యువకుడు...తల్లిదండ్రులైన పల్లె పద్మమ్మ, వెంకటయ్యల జ్ఞాపకార్థం నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె ఆనంద్‌కుమార్. కొండారెడ్డిపల్లి గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న దృష్ట్యా ఆయన దాదాపు రెండు సంవత్సరాల కాలంగా తనవంతుగా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. నేటికీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. గ్రామస్థులకు శుద్ధజలాన్ని అందించేందుకు దాదాపు 2లక్షల రూపాయల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసి ఉచితంగా నీటిని అందిస్తున్నారు. వేముల్‌నర్వ గ్రామ పంచాయతీ చింతకుంటపల్లి గ్రామానికి చెందిన దళిత బాలిక శ్రావణి రైలు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న వైనాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన ఆనంద్‌కుమార్ దళిత బాలికను స్వయంగా ఆసుపత్రికి తీసుకెళ్లి కృత్రిమ కాలును అమర్చేందుకు అయ్యే ఖర్చులను భరించారు. కేశంపేట మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు దాదాపు 40వేలు ఖర్చుచేసి బకెట్లను అందించారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలో వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోనే మొట్టమొదటిగా కేశంపేటలో మిసైల్ మ్యాన్ డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆయన ఏర్పాటు చేశారు. కాకునూరు గ్రామానికి చెందిన రామకృష్ణ గంటకు 2వేల సిటప్స్ తీస్తున్న విషయాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక కథనం ద్వారా తెలుసుకొని హాస్టల్ వసతి కోసం నెలకు 3వేల రూపాయలు ఇస్తున్నారు.

సేవలో ముందుంటారు



ఆనంద్ కుమార్ గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటాడు. వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆనంద్‌కుమార్ లాంటి వ్యక్తులుంటే గ్రామాభివృద్ధికి తోడ్పాటవుతుంది.

- రాజు, సర్పంచ్, కొండారెడ్డిపల్లి

సేవలో తల్లిదండ్రులను చూసుకుంటున్నాను



మా అమ్మ పల్లె పదమ్మ చెప్పినట్లుగా నిరంతరం ప్రజలకు సేవ చేయాలని భావిస్తున్నాను. మా తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. అందులో వారిని చూసుకుంటున్నాను.

- పల్లె ఆనంద్‌కుమార్, కొండారెడ్డిపల్లి

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయు ధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:
- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు
- పాలిమర్
- ఎఒఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)


పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and the second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
C.I = $1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$
$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$
S.I = $\frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.
$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality
$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics
$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%

7. (2) Required total
$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$
$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distance travelled by first train
= $150t$ km
Distance travelled by second train
= $200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7
= 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P $= 50000 \times \frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47{,}500 \times \frac{85}{100} = ₹40{,}375$
and additional discount for cash payment
$= 40{,}375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4 + \frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి


APRIL
WORD SEARCH



a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS
showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool


బొమ్మ గీయండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా?: విలోమం జంతర్‌మంతర్: 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్: 1. WOOL 2. YAER 3. CUTE

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC CINEMAS ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40
SS CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

మాజీ హోంమంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: మూడేళ్లలో టీఆర్ఎస్ సర్కార్ ఏ ఒక్క ఎన్నికల హామీని కూడా అమలు చేయలేదని మాజీ హోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డి విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. శనివారం మహేశ్వరానికి చెందిన 10మంది టీడీపీ యువకులు సబితారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన నిధులు, మన నీళ్లు, మన నియామకాల కోసమే తెలంగాణ ఏర్పడిందని, ఇంటికొక్క ఉద్యోగం ఇస్తానని వాగ్దానం చేసిన కేసీఆర్ ఆయన కుటుంబంలో మాత్రం నాలుగు ఉద్యోగాలు కల్పించుకున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి పార్టీ సభ్యత్వం మీద ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంలో చూపించడంలేదని మండిపడ్డారు. టీఆర్ఎస్ మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోవాలని వేస్తున్న నక్క జిత్తులను ప్రజలు నమ్మే విధంగా లేరన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌దే విజయమని సబితారెడ్డి దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోదిని శివమూర్తి, శివగంగ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మునగపాటి నవీన్, బీరప్ప, సురేష్, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వివక్ష వీడకపోతే..
తిరుగుబాటు తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

ఆమనగల్లు : సమైక్య రాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి, వివక్షకు గురవుతుందని, నిధులు, నియామకాలు, నీళ్లలో అన్యాయం జరుగుతుందని పోరాడి స్వరాష్ట్రం సాధించుకుంటే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో నియంత పాలన కొనసాగిస్తుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి ఆరోపించారు . దక్షిణ తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా ఉత్తర తెలంగాణకే అన్ని రంగాలలో పెద్ద పీట వేస్తున్నారని, వివక్షత వీడకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో మరో తిరుగుబాటు పోరాటం తప్పదని వారు హెచ్చరించారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఉత్తర తెలంగాణకు యూనివర్సిటీలు , వైద్య కళాశాలలు, ఐటి పార్కులు, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ దక్షిణ తెలంగాణలో మాత్రం ప్రపంచ దేశాలు తిరస్కరించిన విష, కాలుష్య కారక పరిశ్రమల స్థాపనకు శ్రీకారం చుట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని భవాని గార్డెన్‌లో శనివారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు సి.హెచ్.లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర ఫలాలు కేసీఆర్ కుటుంబానికే పరిమితమయ్యాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో తమ కష్టాలు తొలగుతాయని భావించిన అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ సర్కార్ విధానాలతో మరిన్ని కొత్త కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే విపక్షాలపై టీఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తుందని ధ్వజమెత్తారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పథకం వంటి పథకాల పేరుతో సర్కారు పెద్ద ఎత్తున కమీషన్లు దండుకొంటుందని ఆచారి, నర్సింహ్మారెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ సర్కార్‌పై ప్రజల భ్రమలు తొలిగాయని, కాంగ్రెస్ ప్రజావిశ్వాసం కోల్పోయిందని ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీయే రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు కార్యోన్ముఖులై ప్రజలను చైతన్యపరచాలని వారు పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగు దెబ్బతిని రైతులు, తాగునీటికి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. పాలమూరు నుంచి రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసిన ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల ప్రజల ఇబ్బందులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్యాలయాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద రైతులకిచ్చిన ప్రభుత్వ భూమిని ఫార్మా పేరుతో ప్రభుత్వం తిరిగి లాక్కోవడానికి యత్నిస్తుందని అదే జరిగితే తిరుగుబాటు పోరాటాలు తప్పవని ఆచారి నర్సింహ్మారెడ్డి హెచ్చరించారు. ఆమనగల్లు సురసముద్ర చెరువును మిషన్‌కాకతీయలో పెట్టినా నేటికి పనులు ప్రారంభించలేదని , పంటలెండిపోతూ రైతులు ఆందోళన చెందుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడ లేదన్నారు. తగిన జనాభా కలిగిన అన్ని తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అన్ని తండాలకు బీటి రోడ్లు నిర్మించాలని ఆచారి, నర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీపీ తల్లోజు లలితవెంకటయ్య, జడ్పీటీసీ హరిప్రసాద్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్, రాష్ట్ర నాయకులు తిప్పిరెడ్డి రాంరెడ్డి, ఎంపీటీసీలు సుండూరు ఝాన్సీశేఖర్, సింగంపల్లి శ్రీను, సోనిజయరామ్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరటి యాదయ్య, జిల్లా కార్యదర్శి గోరటి నర్సింహ, మేడిగడ్డ మాజీ సర్పంచ్ గోపినాయక్, నాయకులు రవిరాథోడ్, కడమంచి రాము, ఎర్రవోలు శ్రీను, శ్రీకాంత్‌సింగ్ , చెన్నకేశవులు, బైకని శ్రీశైలం యాదవ్, మల్లయ్య, భగవాన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, దుర్గయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

కుంతియాకు ఘన స్వాగతం

శంషాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో టీపీసీసీ ఇన్‌చార్జి రాంచెంద్రకుంతియాకు శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ నేతృత్వంలో ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీ, డీసీసీ నాయకుడు క్యామమల్లేష్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులంతా అధిక సంఖ్యలో ఎయిర్‌పోర్టుకు చేరుకొని స్వాగతం పలికారు. భువనేశ్వర్ నుంచి విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన కుంతియాను మొదట టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తంకుమార్‌రెడ్డి ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీ ఎయిర్‌పోర్టు అరవైల్స్‌లోని ప్రత్యేక లాంజ్‌కు వెల్లి కుంతియాతో దాదాపు అర్థగంట పాటు ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కుంతియా మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్నారు. పార్టీ అధ్యక్షుడు ఉత్తంకుమార్‌రెడ్డి ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీతో కలిసి పార్టీని బలయమైన శక్తిగా రూపొందించుటకు కృషి చేస్తానన్నారు. దళితులు ఎస్సీ, ఎస్టీ మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఎన్ని అడ్డంకులు ఎదురైన తప్పకుండా ఎదుర్కొంటామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో చెప్పినట్లు చెయ్యడం లేదని ధ్వజమెత్తారు. అనంతరం ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణలో నిరంకుశ పాలన సాగిస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి తమ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను రూపొందించేందుకు నిర్వహించే సమావేశాల్లో పాల్గొనేందుకు కుంతియా మొదటిసారి ఇన్‌చార్జి హోదాలో తెలంగాణకు వచ్చారన్నారు. ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన కార్యక్రమానికి ఎన్నో అడ్డంకులు కల్పించి టీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. ఇప్పుడు టీఆర్ఎస్‌లో ఉన్న నాయకులు గతంలో తెలంగాణకు ద్రోహం చేసిన వారేనని ఆయన గుర్తుచేశారు. ఎంతోమంది దళితులపై అక్రమంగా కేసులుబనాయించి తెలంగాణ ప్రభుత్వం వేధిస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా కుటుంబపాలన సాగుతుందన్నారు. ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి రూపొందించబోయే కార్యక్రమాల్లో అన్ని ప్రజాసంఘాలు, కులసంఘాలను కూడ ఆహ్వానిస్తున్నామని షబ్బీర్‌అలీ చెప్పారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయి

● ఎంపీ మల్లారెడ్డి ● స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

టాస్ వేస్తున్న జేసీ ధర్మారెడ్డి





క్రీడల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు



మీడియా క్రీడాకారులతో కలెక్టర్



బ్యాటింగ్ చేస్తున్న జాయింట్ కమిషనర్ తరుణ్‌జోషి

కీసరరూరల్: క్రీడలు మానసికోల్లాసంతో పాటు స్నేహాభావాన్ని పెంచుతాయని మల్కాజ్‌గిరి నియోజక వర్గ పార్లమెంట్ సభ్యుడు చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టరేట్ ఆధ్వర్యంలో స్వాత్రంత్య వేడుకల సందర్భంగా కలెక్టర్ యం.వి.రెడ్డి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ తరుణ్‌జోషిలతో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రికెట్‌పోటీల్లో అధికారుల జట్టు, పోలీసశాఖ జట్టు, మీడియాజట్టు, ప్రజాప్రతినిదుల జట్లు పాల్గొన్నాయి. అధికారుల జట్టుకు కెప్టెన్‌గా కలెక్టర్, పోలీస్ జట్టుకు జాయింట్ కమిషనర్, మీడియజట్టుకు ఎం. రవి, ప్రజాప్రతినిధుల జట్టుకు ఎంపీ మల్లారెడ్డి కెప్టెన్లుగా వ్యవహరించారు. ముందుగా అధికారుల జట్టు పోలీసు అధికారుల జట్టుతో తలపడి ఓటమి చెందింది. అనంతరం మీడియాజట్టు ప్రజాప్రతినిధుల జట్టుతో పోటీపడి ఓడిపోయింది. ఫైనల్ మ్యాచ్‌లో ప్రజాప్రతినిధుల జట్టు పోలీస్‌శాఖ జట్టుతో పోటీ పడింది, ఇరు జట్ల మధ్య హోరాహోరిగా కొనసాగింది. ఇరు జట్ల మధ్య చివరి వరకు ఆట ఉత్కంఠ నెలకొంది. చివరికి 15 పరుగుల తేడాతో పోలీస్‌శాఖ జట్టు విజయం సాధించింది. క్రికెట్ అటను వీక్షించడానికి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విలేకరులు అధిక సంఖ్యలో విచ్చేశారు. క్రికెట్ పోటీల్లో పాల్గొన్న జట్లను ఎంపీ మల్లారెడ్డి, కలెక్టర్ యం.వి.రెడ్డి, జాయింట్ కమిషనర్‌లు కామెంటరీ చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రికెట్ పోటీలు ప్రారంభం నుంచి ముగిసే వరకు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ వ్యాఖ్యతగా అశోక్ వ్యవహరించారు. తన వ్యాఖ్యానంతో వీక్షకులను మంత్ర ముగ్దులను చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు టగ్‌ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్ తదితర ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ నిత్య విధుల్లో నిమగ్నమయ్యే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, మీడియా ప్రతినిధులకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జేసీ ధర్మారెడ్డి, డీఆర్‌వో సురేందర్‌రావు, జిల్లా అధికారులు, డీపీవో సురేష్‌మోహన్, డీపీఆర్‌వో దేవేందర్‌రెడ్డి, కీసర, ఘట్‌కేసర్ జడ్పీటీసీలు రమాదేవి, మందసంజీవ, ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, సుజాత, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.